

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 18 మే 2025



## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా

# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గాంధీపార్కు వద్ద పక్షులకు నీరు, ఆహారాన్ని మట్టి పాత్రలలో ఏర్పాటు చేసిన కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే విజయశ్రీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమనితిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో శనివారం నాయుడుపేట పట్టణంలోని గోమతి సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతో కలిసి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా గోమతి సెంటర్ వద్ద స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్డు కు ఇరువైపులా మొక్కలు కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.విజయ శ్రీ, అనంతరం బీట్ ది హిట్ నినాదంతో అక్కడి మున్సిపల్ పార్కు లో పక్షులుసంరక్షణ కోసం చిరు ధాన్యాలు, తాగు నీటిని ఏర్పాటుచేశారు. అదేవిధంగా దూరప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన కూడళ్లలో వేచి ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేసిన చలువ పందిరి వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, అనంతరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గాంధీపార్కు వద్ద పక్షులకు నీరు, ఆహారాన్ని మట్టి పాత్రలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చలివేంద్రాన్ని, చలువ పందిళ్లను ప్రారంభించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గాంధీ పార్కు వద్ద నుంచి జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ



మిగతా 8లో

## పూతలపట్టు దేశంలో...

# బీసీలకు మొండి చెయ్యి

**అసంతృప్తిలో నియోజకవర్గ బీసీ నాయకులు**

**నియోజకవర్గ నాలుగు మండలాల్లో అగ్రవర్గాలకే పార్టీ మండల అధ్యక్ష పదవులు**

**పునః ఆలోచనలో పార్టీ అధిష్టానం**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక శాతంలో ఉన్న బడుగు బలహీన వర్గాలైన బీసీలకు పార్టీలో పెద్దపీట వేసి వారికి సమచిత న్యాయం చేస్తామన్న తెలుగుదేశం పార్టీ ఆచరణలో మాత్రం బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శలు చిత్తూరు జిల్లాలో గుప్పు మంటు న్నాయి. రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు అలాగే ఎస్సీలకు వారి రిజర్వేషన్ల మేరకు పార్టీ పదవుల్లో, ఇతర పదవులలో న్యాయం చేస్తారని భావించిన ఆ వర్గాల వారికి తీరా అన్యాయమే జరుగుతోందని వారిలోని అగ్రకులాలు బహిరంగంగా చెప్పకపోయినా పరోక్షంగా తమ తమ నేతల వద్ద తమ నిరసన గళాన్ని వ్యక్త పరుస్తున్నారని తెలుస్తోంది. శాసనసభ్యుల, మంత్రుల కోటాలో కూడా బడుగులకు న్యాయం కల్పించిన అధిష్టానం పార్టీకి సంబంధించి కేటాయించే పదవులలో మాత్రం వారికి మొండి చెయ్యి చూపుతున్నట్లు ప్రస్తుతం జరుగుతున్న నాయకుల ఎంపికలో తెలుస్తోందంటున్నారు. అందులో ఉదాహరణకు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గానికి సంబంధించి మండలాల పార్టీ అధ్యక్షుల నియమించడంలో బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీలకు మొండి చేయి చూపి అగ్రకులాల వారికే అగ్ర తాంబూలం అందించారని నియోజకవర్గంలో అనేకమంది బీసీలు బాహాటంగా తమ నిరసనను తమ నియోజకవర్గ నేతల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం పరిధిలోని పూతలపట్టు, తవణంపల్లి, బంగారుపాళ్యం, ఐరాల మండలాలకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు పదవులను అగ్రకులాల వారికి అధిష్టానం స్థానం కల్పించడంతో ఎస్సీ నియోజకవర్గమైన పూతలపట్టునందు బీసీలకు, ఎస్సీలకు గాని సముచిత న్యాయం జరిగినట్లు కనిపించడం లేదు. అయితే ఇదే నియోజక

మిగతా 2లో

# వైద్య శాఖల మధ్య సమన్వయం లేదు

**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సమాచారం మీకు ఎందుకు తెలియడం లేదు**

**క్షేత్రస్థాయిలో ఆశా, ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్య స్థితిగతుల పై పూర్తి అవగాహన ఎందుకు ఉండడం లేదు**

**రాష్ట్ర సరిహద్దులుగా ఉన్న మండలాలలో అనధికారికంగా జరిగే కార్యకలాపాల పై సమాచారం ఎందుకు లేదు**

**ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సమాచారం మీకు ఎందుకు తెలియడం లేదని, శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో పిసిపిఎన్ డిటి యాక్ట్ 1994 డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, ఛైర్మన్

మిగతా 8లో





# గణనాధుని హుండీ ఆదాయం రూ:1.40కోట్లు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం లెక్కించగా రూ.1,40,88,806లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ కె.పెంచలకిషోర్ తెలిపారు. అందులో బంగారు 115 గ్రాములు, వెండి, 2కిలోల 510 గ్రాములు, గోసంరక్షణ హుండీ ద్వారా 10,041 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా రూ.46,285వేలు, యుఎస్ఏ 506 డాలర్లు, యుఎఇ 35 దీరామ్స్, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, కెనడా 100, డాలర్లు, ఆస్ట్రేలియా 100 డాలర్స్, మలిషియా 34 రింగిట్స్ వంటి ఆదాయం 24రోజులకు వచ్చినట్లు ఈఓ కె.పెంచల కిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు రవీంద్ర బాబు,ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి,పర్యవేక్షకులు, సిఎఫ్ఓ నాగేశ్వర్ రావు, కోదండపాణి, శ్రీధర్ బాబు, హుండీ ఇన్ స్పెక్టర్,సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, హెూంగార్డులు, ఆలయ సిబ్బందితోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్‌శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈఓ పేర్కొన్నారు.

# ఆరిమేనిపాడు క్వారీ అనుమతి రద్దు

**ఆరిమేనిపాడు గ్రామానికి అండగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య**

**మైనింగ్ షరతులు పాటించకపోవడంతో చర్యలు**

**వరుస కథనాలతో స్పందించి నిలుపుదల చేసిన అధికారులు**

సూర్య ఎఫెక్ట్

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆరిమేనిపాడు గ్రామానికి నేటి దినపత్రికసూర్య అండగా నిలిచింది. క్వారీపై వరుస కథనాలు ప్రచురించి అటుప్రజలకు గ్రామానికి రైతులకు, అండగా నిలిచింది. ఒక పూర్తి వివరాల్లోకి వెళితే ఓజిలి మండలం ఆరిమేనిపాడులో గత కొన్ని నెలలుగా క్వారీ అనుమ తులను రద్దు చేయాలని గ్రామ ప్రజలు పలు పెరగని పోరాటం చేశారు. ఎంతోమందిని అధికారులను కలిశారు ప్రజా ప్రతినిధులను కలిశారు నేతలను కలిశారు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. జై తరుణంలో నేటి దినపత్రిక సూర్య యాజమాన్యాన్ని

మిగతా 8లో



ANDHRA PRADESH POLLUTION CONTROL BOARD
Paryavaran Bhavan, APIIC Colony Road,
Gurunanak Colony, Autonagar, Vijayawada- 520007
Phone. No.0866-2463200, Website : https://pcb.ap.gov.in/

LiFE

Order No. 872/APPCB/HO/ECS/TPT/2025- Date:26-04-2025.

STOP MINING ORDER

Sub: APPCB – HO - ECS - M/s. Vishanth Infra Engineers Pvt. Ltd., (10.926 Ha) Ro[ad] Metal & Gravel mine located at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mand[al] Tirupati District – Complaints received on severe pollution due to mining activity Operating the mine without implementing requisite pollution control measures Non-compliance of CTO conditions - **STOP MINING ORDER - ISSUED - Reg.**

Ref:
1. EC Order No. SEIAA/AP/MIN/NLR/11/2020/2329/211.20 & 208.15, dt. 27.02.2023.
2. CTE order No. CTR-2086/PCB/ZOK/CTE/2023, Dt. 25.05.2023.
3. CTO Order No. TPT-171/APPCB/ZO-TPT/CTO/2025-654, Dt. 04.01.2025.
4. Complaint received from villagers of Armenipadu on 19.02.2025.
5. RO, Tirupati issued Show Cause Notice. No. T-402/APPCB/RO-TPT/2025, Dt:01.03.2025.
6. RO, Tirupathi report dt. 01.03.2025.
7. Monitoring (TF) Committee meeting held on 04.04.2025.

* * *

**WHEREAS** you are operating a unit in the name of M/s. Vishanth Infra Engineers P[vt.] Ltd., at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mandal, Tirupati District, Andhra Prade[sh] in an extent of 10.926 Ha., and engaged in Road Metal and Granite Mining Activity.

**WHEREAS** the SEIAA, AP vide ref. 1st cited, issued Environmental Clearance to M[/s.] Vishanth Infra Engineers Pvt. Ltd., at Sy. No. 65 of Armenipadu Village, Ozili Mand[al] Tirupati District for mining of Road Metal of 1,63,150 m³/annum and Gravel of 53,4[..] m³/annum over an extent of 10.926 Ha.

**WHEREAS** the APPCB vide ref. 2nd cited issued Consent for Establishment (CTE)



## కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రైల్వేస్టేషన్లో చేరుకున్న తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రి ప్రహ్లాద జోషికి తిరుపతిలో బిజెపి జనసేన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు స్థానిక బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రైల్వే స్టేషన్ చేరుకుని మంత్రిని



సత్కరించి స్వాగతం పలికారు. మంత్రి నాయకులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులకు లబ్ది చేకూరే విధంగా బిజెపి నాయకులు కృషి చేయాలని సూచించారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి నాయకులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రెడ్డి బాబు, డాక్టర్ నరేష్, మల్లారపు రవి ప్రసాద్ మురళి దేశ నాగేశ్వరరావు జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్, కిరణ్ రాయల్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, సుభాషిని, స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు మండల పరిధిలోని ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పట్టాలు అందచేశారు. శనివారం ఉదయం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టాలు అందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో గృహాలు నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు లబ్ధిదారులు, పాల్గొన్నారు.



## వృద్ధుడిని ఢీకొన్న కారు... వృద్ధుడికి తీవ్ర గాయాలు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఈనెల 8న సాయంత్రం 7:30 గంటలకు నారాయణ లాల్ వయసు 74 సంవత్సరాలు తండ్రి (లేట్) దేవారామ్ మేదర వీధికి చెందిన ఇతను బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర టాబ్లెట్ల కోసం వచ్చి రోడ్డు దాటుతుండగా ఆల్టో కార్ డ్రైవ్ చేస్తున్న వ్యక్తి మధుసూదన్ రావు అజాగ్రత్తగా నడిపి నారాయణ లాల్‌ను ఢీకొనడంతో, రెండు కాళ్లకు ఫ్రాక్చర్, తలకు రక్త గాయం కావడం జరిగింది. నారాయణలాల్ కుమారుడు ఆనంద్ ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.



## శ్మశాన వాటికలు ఏర్పాటు చేసి తాగునీటి వసతి కల్పించాలి

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలకు శ్మశానవాటికలు ఏర్పాటు చేసి ఆయా కాలనీలో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలువురు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హనుమంతు అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. మండలంలో గల ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా శ్మశానవాటికలు వాటికి దారులు అదేవిధంగా తాగునీటి సమస్యలపై అధికారులను పలువురు దళిత నాయకులు ఎస్టీ నాయకులు కోరారు. గత సమావేశంలో సమస్యలను దాదాపుగా పరిష్కరించామని ప్రస్తుతం తెలిపిన సమస్యలపై ఆయా గ్రామాల్లో వెళ్లి పరిష్కరిస్తామని అధికారులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లీలామాధవి, వ్యవసాయఅధికారిని జ్యోతి, ఎంఈఓ కేశవరెడ్డి, ఎస్ఐ నాగేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు మండలంలోని ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ, లెప్రసీ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్ధారణ 100రోజుల కార్యక్రమం ప్రారంభిస్తుందని తెలిపారు. త్వరలో గ్రామాల్లో 60 సంవత్సరాలకు పైబడిన వారికి టీబీ పరీక్షలు చేయాలని సూచించారు. అందులో ముఖ్యంగా షుగర్ వ్యాధి ఉన్నవారికి, పొగ తాగే వారికి, ఇటుక బట్టీలలో పని చేసే వారికి, బీపీ ఉన్న వారికి టీబీ పరీక్షలు చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రిజిష్టర్లను, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నారని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ దినేష్‌కుమార్ నాయక్, డాక్టర్ వినయ్, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్‌ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## పూతలపట్టు దేశంలో బీసీలకు మొండి చెయ్యి

(మొదటిపేజీ తరువాయి)

వర్గంలో యాదమరి మండలానికి సంబంధించి మండల పార్టీ అధ్యక్ష పదవిని బీసీలకు కేటాయిస్తున్నట్లు అది కూడా ఇప్పటి వరకు ఖరారు కాకపోవడంతో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో బడుగులకు, ఎస్సీలకు పార్టీ పరంగా కేటాయించే పదవులలో నిరాశ మిగిలినట్లు తెలుస్తోంది. పార్టీకి సంబంధించిన ఇతర గ్రామ, వార్డు, జిల్లా కమిటీలను సైతం ఇదే విధానాన్ని కొనసాగిస్తే బీసీలందరూ పార్టీ అధిష్టానాన్ని కలిచే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అధిక శాతంలో ఉన్న బీసీలు తరతరాలుగా తెలుగు దేశం పార్టీకి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నారని అధిష్టానికే తెలుసు అలాగే ఎన్నికల సమయంలో బీసీలందరూ ప్రతిపక్ష పార్టీ అయిన వైసీపీని తరిమి కొట్టడంలో కీలక పాత్ర పోషించారు అన్న విషయం కూడా అధిష్టానం తెలిసిన పార్టీకి సేవలందించిన బీసీలకు పార్టీ అందించే పదవులలో సముచిత న్యాయం ఎందుకు కల్పించడం లేదని అత్యధిక బీసీల నేతలు అర్థం కాకుండా ఎవరి వద్దకు తమ గోడును వినిపించాలో తెలియక మువా భావంగా నిరాశతో ఉన్నారు అనేది స్పష్టంగా చాలామందిలో కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీల లో వస్తున్న నిరసనను తెలుసుకుంటున్న అధిష్టానం పార్టీకి సంబంధించిన పదవుల కేటాయింపులో పునః లోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పూతలపట్టు నియోజకవర్గం లోనే కాకుండా ఇతర నియోజకవర్గాల్లో కూడా ఇలాంటి నిరసన వ్యక్తం కాకుండా ఉండేందుకు, అలాగే వారి నిరసనలకు సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకునేందుకు అధిష్టానం ప్రత్యేకించి రాష్ట్రస్థాయి నాయకత్వ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారిగా నివేదికను తెప్పించుకునేందుకు చర్యలు చేపడుతోంది.

# వేసవిలో తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైళ్లు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఈ నెల 22వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు మూడు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (దివ్య దక్షిణ యాత్రతో జ్యోతిర్లింగం-42) ఈ యాత్రలో అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూరు ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర మే 22వ తేదీన ప్రారంభమై 30వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. ప్యాకేజీ 2: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-44): ఈ యాత్రలో (కాశీ)వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి,విజయనగరం,పలాస, బరంపూర్,భువనేశ్వర్ మీదుగావెళుతుంది. ప్యాకేజీ 3: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర-43 ఉజ్జయిని (మహాకాళేశ్వర్- ఓంకారేశ్వర్)-త్రయంబకేశ్వర్ - భీమశంకర్ - ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం రాత్రి భోజనం), వాటర్ బాటిల్ టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్, అలాగే రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281030749, 9281030750, 9281030740లకు సంప్రదించాలని. మరిన్ని వివరణలకు వెబ్సైట్‌ని సంప్రదించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చిత్తూరు కమిషనర్‌కు గాయాలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** పాకాల మండలం గాదంకి టోల్ ప్లాజా దగ్గర శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు టైరు పగలడంతో డివైడర్ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు బోల్తా పడడంతో కారులో ప్రయాణిస్తున్న చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, సీసీ అమర్నాథ్ రెడ్డికు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ ప్రవీణ్ సురక్షితంగా బయటపడ్డారు. పూతలపట్టు ఎమ్మెల్యే కారులో వెళ్తున్న పీఏ భాను గమనించి వారిని స్విమ్ హాస్పిటల్కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరం : ఎమ్మెల్యే

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పారిశ్రామికీకరణతో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలుత తీసుకుంటున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ సెంటర్ ప్రాంతంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా హీట్ ద బీట్ అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు మరియు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండల తీవ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే తమ పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు అందిస్తూ వాటిని రక్షించాలని, వేసవికాలంలో ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, ప్రజలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేసి, సివిసి పార్కులో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన, డిఎస్‌పి గీతాకుమారి, సిఐ శేఖర్‌బాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, శీలం కిరణ్‌కుమార్ అబ్దుల్ రహీం, నరసింహులు, రవీంద్రరెడ్డి వివిద శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ నాయక్ ఆధ్వర్యంలో అన్ని పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎండ వేడి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజల దాహార్తిని తీర్చుడానికి ఎంపీడీఓ నాయక్




చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామా లలో మురుగును తొలగించి బ్లీచింగ్‌ను చల్లారు. ప్లాస్టిక్ సంచులు వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కలిగించారు. ప్లాస్టిక్‌సంచులవాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని ఎంపీడీఓ నాయక ప్రజలకు సూచించారు. మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జెజె రావు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టారు. సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో కిరణ్,సచివాల సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలో ఈనెల 20వ తేదీన దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల, లక్ష్య ఫౌండేషన్ సంయుక్తంగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హనుమంత్‌రావు తెలిపారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, వివిధ పరిశ్రమలు ఉద్యోగఅవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గాయత్రి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, లక్ష్య ఫౌండేషన్ ఇంచార్జ్ భాను చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, చెత్త సేకరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త, ప్లాస్టిక్ సేకరణ, కార్యక్రమంను నిర్వహించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా మన ఇంటితో పాటు రోడ్డుకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు, అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎంపీడీఓ శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, వాకాడు పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక మొక్కలు నాటారు. అంతకు ముందు స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు సన్మానం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు శనివారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు



నెలవల రాజేష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ ఛైర్మన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ ఛైర్మన్ 786 రఫీ, ఎంపీడీవో సురేష్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలపై నగిరి డీఎస్పీ సమీక్ష

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం వెలసిన వేణుగోపాలస్వామి ఆలయంలో నేటి నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించుటకు ఆలయ అధికారులు సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. నగరి సబ్ డివిజన్ డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ కార్వేటి నగరం టౌన్‌లోని వేణుగోపాలస్వామి ఆలయమును సందర్శించి అక్కడ ఆలయ సిబ్బంది బ్రహ్మోత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించి సలహాలు, సూచనలు



ఇవ్వడం జరిగింది. అదే విధంగా బ్రహ్మోత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆలయ అధికారులకు సుచిచారు తెలియజేయడం ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజకుమార్ పాల్గొన్నారు.

## వైభవంగా కరిమాణిక్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రథాన్ని లాగేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**రథంపై మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కరిమాణిక్యస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోరణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శ్రీదేవి భూదేవి సమేత కరిమాణిక్యస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోర్చణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, సహస్రనామార్చణ వంటి విశేష పూజలు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీకరిమాణిక్యస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోరణల నడుమ



అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రి మోహిని అవతారంలో సింహవాహనం, గజవాహనంపై స్వామి అమ్మవార్లను పురవీధుల్లో ఊరేగించారు. కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా వేదపండితుల మంత్రోరణల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కామిరెడ్డి రుక్మాంధరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు, మనుమడు సోహన్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్లు సుధీర్, హరి ఆలయ అర్చకులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న సర్వేపై ఎంఈఓ నసీమ్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పిల్లలకు ఉచితంగా ఉపకరణాలు, వివిధ అలవెన్సులను సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్నామని వివరించారు. ప్రత్యేక అవసరాల గల బడిఈడు పిల్లలు ఉంటే వాకాడులో వున్నా భవిత పాఠశాల కేంద్రానికి తీసుకురావాలని తల్లిదండ్రులను కోరారు. వారి వ్యక్తిగత వికాసానికి తోడ్పడుతామని ఆయన తెలిపారు. భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు వస్తుందన్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు నైపుణ్యాలతో విద్యావంతులను చేశారన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా భవిత కేంద్రం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం మీకోసం ఎన్నో నిధులు ఖర్చు చేస్తుందని మీరు మానసికంగా అభివృద్ధి చేసేందుకు ఉపాధ్యాయులు ఎంతో కష్టపడుతున్నారు అన్నారు. సర్వే చేస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ప్రత్యేక ప్రతిభావంతులైన బడి ఈడు పిల్లలు భవిత కేంద్రంలోనే ఉండాలని, అప్పుడే వారు మానసికంగా అభివృద్ధి చెందుతారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్జీలు సునీత, జగన్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**కోట, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణా రెడ్డి తెలిపారు. కోటలో శనివారం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా



సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించడం ద్వారా నాలుగవ సూపర్‌సిక్స్ పథకాన్ని అమలు చేసినట్లు అవుతుందన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రైల్వే స్టేషన్ పడమర వైపు నార్త్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి(70) మృతదేహం గురించారు. రెండవ పట్టణ పోలీసులకు అందిన సమాచారంతో ఎస్ఐ బి.గోపాల్ సంఘటన స్థలికి చేరుకుని మృతుని వివరాలు సేకరించారు. కొద్ది కాలంగా పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేసుకుంటూ తిరుగుతన్నట్లు తెలిపారు. స్థానికుల నుంచి సేకరించిన



సమాచారంకు తోడు మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్‌లో బద్రపరచినట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కౌమార దశలోనే జాగ్రత్తలు అవసరం : డాక్టర్ దినేష్

**గూడూరు, మేజర్‌న్యూస్:** కౌమార దశలో బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వల్లిపేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జె దినేష్ తెలిపారు. శనివారం వల్లిపేడు గ్రామంలో కిశోరి వికాసం- వేసవి సెలవులు కార్యక్రమంలో బాగంగా కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచి యుక్త వయస్సు వచ్చే సమయంలో బాలికల తల్లులు వారితో సన్నిహితంగా ఉంటూ వారిలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించాలన్నారు. యుక్తవయస్సు రాగానే పెళ్లి చేయడం మంచిది కాదని దీంతో పలు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయన్నారు. చిన్న వయస్సులో పిల్లలను కనడం వలన వచ్చే అనర్థాలను తెలియచేశారు. చిన్న వయస్సులో వివాహం పిల్లలు కనడం వలన రక్త హీనత సమస్య వచ్చే అవకాశం ఉంటుందని తల్లీ బిడ్డకు ప్రాణాలకే ప్రమాదమన్నారు. బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వివాహం చేస్తే చట్ట పరమైన ఇబ్బందులు ఉన్నాయిని తెలియ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ, హెల్త్‌సూపర్‌వైజర్ భువనేశ్వరి, మహిళా కార్యదర్శి శశి, కార్యకర్తలు పరమేశ్వరి, వాణి, ఆశ వర్కర్‌లు, కిశోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.





# శ్రీకృష్ణ నగర్‌లో భారీ చోరీ...

**- బంగారు, వెండి నగలు అపహరణ...**

**- చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన క్రైమ్ డిఎస్పి శ్యాంసుందర్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ లో రిటైర్డ్ ఉద్యోగి ఇంటిలో దొంగలు పడ్డారు. ఈ ఘటనలో పుల్లారెడ్డి ఇంటిలో ఉన్న సుమారు రూ.20 లక్షల విలువ చేసే 150 గ్రాముల బంగారు నగలు, మూడు కేజీల వెండి సామాన్లు, విదేశీ కరెన్సీ నోట్లు, ఇతర వస్తువులను దొంగలించినట్లు ఇంటి యజమాని పుల్లారెడ్డి పోలీసులకు తెలిపారు. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళితే శ్రీకృష్ణ నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉద్యోగి పుల్లారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి వారం రోజుల క్రితం బెంగళూరుకు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని పసిగట్టిన దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు వెండి ఆభరణాలతో పాటు విదేశీ కరెన్సీ నోట్లను దోచుకెళ్లారు. పుల్లారెడ్డి శుక్రవారం బెంగళూరు నుండి తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో పాటు బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువా తెరచి ఉండడంతో చోరీ జరిగిందని తెలుసుకొని యూనివర్సిటీ పోలీసులకు సమాచారం అందించారు. భారీ చోరీగా గుర్తించిన యూనివర్సిటీ పోలీసులు క్రైమ్ డిఎస్పి శ్యాంసుందర్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆయన తమ క్లూస్‌టీం సిబ్బందితో అక్కడికి చేరుకుని వేలి ముద్రణలను సేకరించి నిందితులను కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఇంటి యజమాని పుల్లారెడ్డి ఫిర్యాదు మేరకు యూనివర్సిటీ సీఐ రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా 35 కేంద్రాలలో సోమవారం నుంచి ప్రారంభమైన సప్లిమెంటరీ పరీక్షల భాగంగా శనివారం జరిగిన జనరల్ వొకేషనల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్. ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. ఉదయం జరిగిన మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 5097 మందికి గాను 4814 మంది విద్యార్థులు హాజరై 281 మంది గైర్హాజరయ్యారని, వొకేషనల్ విభాగంలో 503 మందికిగాను 229 మంది గైర్హాజరు కాగా 274 మంది విద్యార్థులు హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన రెండవ సంవత్సరం పరీక్షలలో జనరల్ విభాగంలో 1319 మందికిగాను 1234 మంది విద్యార్థులు హాజరై 84 మంది గైర్హాజరయ్యారని, అదే విధంగా వొకేషనల్ విభాగంలో 148 మందికి గాను 31 గైర్హాజరు కాగా 117 మంది విద్యార్థులు హాజరయ్యారని శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లాలోనీ పాలసముద్రం నగరి బాలురు, బాలికల పరీక్షల కేంద్రాలను, పుత్తూరు బాలురు బాలికలు, వడమాలపేట పరీక్ష కేంద్రాలను సందర్శించారు.





## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ కె. మోహన్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, మున్సిపల్ పరిధిలో కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదనన్నారు. వాతావరణ కాలుష్య నియంత్రణకు పచ్చదనం ఎంతగానో ఉపయోగ పడుతుందని, మొక్కల పెంపకం పర్యావరణాన్ని కాపాడడంతో పాటు శారీరక మానసిక ఆరోగ్యం కాపాడుకోవడంలో ముఖ్యమన్నారు. వాతావరణం మార్పులను తగ్గించడంలో మొక్కలు ఉపయోగపడతాయని, సూర్యుడి నుండి వచ్చే రేడియేషన్ తగ్గించేందుకు ఉపయోగపడతాయని, తద్వారా చర్మ కాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రత తో పాటు పచ్చదనం పెంపు లో భాగంగా మొక్కలను నాటడం, వాటి సంరక్షణ వ్యక్తిగత భాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించి కలెక్టరేట్ ను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పచ్చదనం పెంపునకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ ఆవరణంలో పచ్చదనం పెంపునకు తీసుకుంటున్న చర్యలపై డిఆర్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసుదేవన్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అరెస్టులు

**- తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ ప్రభుత్వ అధికారి కృష్ణమోహన్ రెడ్డి అక్రమ అరెస్టులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టులు పూర్తిగా అప్రజాస్వామికమని, ఆధారాలు లేకుండా, కక్ష పూరితంగా రాజకీయ కుట్రతో ఈ అరెస్టులు జరగడం దారుణమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం, ప్రజల దృష్టిని మరల్చే ఉద్దేశంతో డైవర్షన్ రాజకీయాలు నడుపుతున్నారని మండిపడ్డారు. విపక్ష నాయకులతో పాటు, ప్రభుత్వానికి చెందిన మాజీ అధికారులపై అక్రమ



కేసులు నమోదు చేయడం తగదని హితవు పలికారు. లిక్కర్ కేసు వ్యవహారంలో తగిన ఆధారాలు లేకుండానే అరెస్టులు జరుగుతున్నాయని, ఇది ప్రభుత్వ అరాచక పాలనకు పరాకాష్ట అని దుయ్య బట్టారు. ప్రజలు ఈ చర్యలను గమనిస్తున్నారని, ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో నేటి నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు ముస్తాబ్ అవుతుంది. నేటి నుంచి 28 వరకు పది రోజులు పాటు జరిగే ఉత్సవాలకు టీటీడీ అధికారులు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. రోజుకొక అవతారంలో స్వామి వారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన్ భాగ్యం కల్పించుకున్నారు. 18న సేనాధిపతి ఉత్సవం అంకురార్పణ, కార్వేటినగరంలో సంస్థానా దిశల కాలంలో నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరాలు 18న సాయంత్రం అంకురార్పణ సైన్యాధిపతి ఉత్సవం అంకురార్పణ యాగశాల వైదిక కార్యక్రమాలు, 19 న ధ్వజావరోహణం, రాత్రికి పెద్ద శేష వాహనం, 20న ఉదయం చిన్న శేష వాహనం, రాత్రికి హంస వాహనంపై ఊరేగింపు, 21న సింహ వాహనం, రాత్రికి ముత్తిపు పందిరి వాహనం, 22న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రికి ఆర్జిత కళ్యాణోత్సవం, రాత్రికి సర్వభూ పాల వాహనం, 23న ఉదయం మోహిని అవతారం, రాత్రి గరుడ సేవ, 24న హనుమంత వాహనం, రాత్రి గజ వాహనం, 25 ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ, 26న రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 27 న పల్లకి సేవ, చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, ఉంటుందని తెలిపారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ చలో పందులు రంగవల్లిలు పనులు నిర్వహించారు, తిరుమల ఆలయంలో వారితో పూలందుకుంటున్న రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవత



మూర్తులు అక్కడి నుంచి తెచ్చి సృష్టించి పురాణ కథ, సంతాన ప్రదాతగా శ్రీ వేణుగోపాల స్వామి విరాజిల్లుతుంది. ఆకాశ రాజు వంశం సంతాన కలగక పోవడంతో నారాయణరాజు ఆస్థాన జ్యోతిష్యులు సూచనలతో శ్రీ వేణుగోపాలనికి పూజించి సంతాన వరం పొందినట్లు పురాణాలు కథ. ఆయన వంశం చెందిన వెంకట పెరుమాళ్ రాజు, 1610=1719 సంవత్సరం మధ్యకాలంలో ఆలయ నిర్మించినట్లు, ఆలయం వద్ద శిల్పకళ సౌందర్య వర్ణ తీర్థం, సంస్థాన పాలనానంతరం 1936 నుంచి ఈ ఆలయ నిర్మాణ దేవాదాయ శాఖ పరిధిలో వచ్చింది. 1989లో ఏప్రిల్ 10న తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి వచ్చి ఆలయంలో మకర తోరణం గోమాత రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహాలను ఏకాశాలతో రూపొందించడం విశేషం.

## ఇండ్ల మధ్య మద్యం షాపుపై విచారణ

**- స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర స్వచ్ఛ పంచాయతీల ఆశయాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులదే - సర్పంచ్ డి .వి.రమణ**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ సాయి నగర్ పంచాయతీ జయనగర్‌లో నివాసాల మధ్యలో మద్యం దుకాణం వద్దంటూ గత మూడు నెలలుగా స్థానిక ప్రజలు ఉద్యమిస్తున్న విషయం విధితమే. ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సాయి నగర్ సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఈ మేరకు చిత్తూరు ఎక్సైజ్ అధికారి సుబ్రమణ్యం ను విచారణ అధికారిగా నియమించారు. శనివారం ఆయన జయ నగర్ లోని మద్యం దుకాణం వద్దకు చేరుకొని అటు స్థానికులతో ఇటు మద్యం దుకాణ యాజమాన్యంతో చర్చించారు. ఈ సందర్భంగా సాయి నగర్ సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని విచారణ అధికారికి మద్యం షాపు తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. స్థానికంగా గుడి, బడి ఉందని, ఆసుపత్రి, డ్వాక్రా మహిళల యొక్క సంఘాల బ్యాంకు ,మహిళల హాస్టల్, నివాస గృహాలు ఉన్నాయని డివి రమణ తెలిపారు. నివాసాల మధ్యన మద్యం దుకాణం ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓటేరు, అవిలాల,సాయి నగర్ లింగేశ్వర నగర్ ప్రజల్లో విద్యార్థులు మహిళలు ఈ మార్గంలోనే ప్రతినిత్యం వెళుతుంటారని తెలిపారు. మద్యం దుకాణాన్ని తొలగించిన పక్షంలో సర్పంచులు, స్థానిక మహిళలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష కూడా వెనుకాడమని హెచ్చరించారు. తిరుపతి రూరల్ మండలానికి కల్లుగీత కార్మికుల కోసం కేటాయించిన ఈ మద్యం దుకాణాన్ని



మండలంలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చునని సూచించారు. నివాసాల మధ్య ప్రజలకు ఇబ్బందికరంగా మద్యం దుకాణం వద్దని మాత్రమే తమ డిమాండ్ అని తెలిపారు. సాయి నగర్ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామ సభలో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయకూడదని తీర్మానం కూడా చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని కాపాడేందుకు ఎక్సైజ్ శాఖ తమ గ్రామానికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఉత్తమ పంచాయతీలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే కొందరు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పంచాయతీలో మద్యం దుకాణం ఏర్పాటుకు ఒప్పుకునే ప్రసక్తే లేదని తెలిపారు. ఇప్పటికే ఆకతాయిలు మద్యం సేవించి మహిళలపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. రోడ్డుపై కల్వర్టులపై ఈ మద్యం దుకాణం వల్ల మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతుందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, రిటైర్డ్ బ్యాంక్ అధికారి జయరాం నాయక్, ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి అమాస పరమేశ్వరి, సి ఎస్ రమణ, శ్రీనివాసులు, జయము ని,దస్తగిరి, గీత, జయమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శనీశ్వరాలయం వైభవంగా ముని వాహన సేవ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు పంచాయితీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వరాలయంలో నాల్గవ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం రెండవ రోజు ఉదయం శ్రీ శనీశ్వర స్వామివారిని సుప్రభాతంతో మేల్కొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తైలాభిషేకం, పెరుగు పాలు తేనె సుగంధద్రవ్యాలతో పంచామృత అభిషేకం చేశారు. చండీ హెూమం, శని నివారణ హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం చేశారు. అనంతరం ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్ర హ్మణ్య శర్మ, ఆధ్వర్యంలో సామాజిక సమర సత వేదిక తిరుపత అధ్య క్షులు అడ్వకేట్ లీలాకృష్ణ సమన్వయంతో మునివాహన సేవ వైభవం గా నిర్వహించారు. ముందుగా శ్రీ మాతాంగా మహాపీఠాధిపతి శ్రీ మాతాంగ నందగిరి స్వామివారిని శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, నడుమ పూర్ణ కుంభంతో ఆలయానికి స్వాగతం పలికారు ఆలయానికి విచ్చేసిన పీఠాధిపతులకు శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ధర్మాధికారి దంపతులు పాద పూజ చేసి గురు ఆశీర్వాదం తీసుకున్నారు.. అనంతరం ముని వాహన సేవ అంటే మహా భక్తున్ని భగవంతునిగా పూజించి ఊరేగిం



చడం చేయడం. పీఠాధిపతులను ఆలయ ధర్మాధికారి భుజస్కందాలపై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయ ప్రదక్షణ చేసి శ్రీ శనీశ్వర స్వామి వారి కి ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఉపదేశిస్తూ భగవంతుడు అందరికీ సమానమే , మనిషిలో అహంకారాన్ని నివృత్తి చేసి భక్తి మార్గం వైపు తీసుకువెళ్లడమే ముని వాహన సేవ అన్నారు. 1925 సంవత్సరంలో జరిగిన ముని వాహన సేవ 100 సంవత్సరాల అనంతరం శ్రీ మాతాంగి పరమేశ్వరి అనుగ్రహంతో శ్రీ శనీశ్వర క్షేత్రంలో జరగడం ఆ పరమేశ్వరుని సంకల్పమని తెలిపారు. ఇంతటి మహెూత్తమ కార్యక్రమంలో ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్య శర్మ సంకల్పంతో ఈ మునివాహన సేవా నాకు చేయడం భగవత్ సంకల్పమని ఇంతటి మహెూన్నత భక్తి కార్యక్రమానికి అంకురార్ప జరిగిన ఈ మహాక్షేత్రం ప్రసిద్ధి క్షేత్రంగా విరజిల్లుతుందని వర్ణించారు. ఈ శ్రీ శనేశ్వర ఆలయాన్ని సందర్శించిన భక్తుల జన్మ సార్ధకమవుతుందన్నారు. ఇలాంటి అత్యంత ప్రాచీనమైన ఆచారం దైవసంకల్పంతోనే జరుగుతాయన్నారు. ఆలయానికి వచ్చిన విశేష మంది భక్తి జనాలను ఆశీర్వదించారు. మహిళా భక్తులను సుహాసిని పూజతో పూజించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సనాతన ధర్మం హిందుత్వం కార్యక్రమాలలో పలువురు ప్రసంగించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన విత్తనాల కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ కే శ్యాం ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు కే మన్మధరావు, మండల విద్యాధికారి ఎం శంకరయ్య, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ కొండూరు వెంకటరమణారెడ్డి, సహ కన్వీనర్ బోడి రెడ్డి దామోదర్ రెడ్డి, మహిళా కన్వీనర్ కీర్తి పార్టీ, క్రికెట్ కిరణ్, ఎం హిమాచల్ రెడ్డి, శ్రీ మాతంగ పీఠాధిపతి శిశు బృందం, ఆలయ నిర్వహకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత

– స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత అని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా శనివారం తిరుమలలో స్వచ్ఛాంధ్ర –స్వచ్ఛ తిరుమల కార్యక్రమాన్ని స్థానిక బాలాజీ నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అదనపు ఈవో తిరుమల స్థానికులకు పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించి వారి చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ లక్షలాదిమంది విచ్చేసే తిరుమల క్షేత్రంలో పరిశుభ్రత కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. స్థానికులు వ్యాపారం చేసే క్రమంలో స్వచ్ఛతకు తిలోదకాలు ఇవ్వకుండా భక్తుల కు పరిశుభ్రమైన ఆహారం అందిచాలన్నారు. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుని భక్తులకు దుకాణాల వద్ద విరివిగా మంచినీరు అందించి పరోపకారం చేయాలన్నారు. స్థానికులు పరిసరాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. టీటీడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే స్థానికుల సహకారం తప్పనిసరి అని తెలిపారు. స్థానికులందరూ కూడా టీటీడీ మార్గదర్శకాలను పాటిస్తూ స్వచ్ఛ తిరుమలలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్ నారాయణ, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఆరోగ్యాధికారి మధుసూదన్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాని సమక్షంలో ఘనంగా తిరంగా ర్యాలీ




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పులివర్తి నాని సమక్షంలో శని వారం కూటమి నాయకులు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీని చంద్రగిరి బైపాస్ రోడ్డునందు గల శ్రీనా గాలమ్మ గుడి వద్ద నుండి చంద్ర గిరి బస్టాండ్ లోని టవర్ క్లాక్ వరకు, త్రివిధ దళాల పరాక్ర మాన్ని కీర్తిస్తూ, దేశం కోసం– మేము సైతం అనే నినాదంతో, జాతీయ జెండాలనుచేత పట్టి, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో పాటు నగరవాసులు పెద్ద ఎత్తున భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని సైనిక దళాలకు సెల్యూట్ చేస్తూ,ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని, పాకిస్థాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన, వీర జవానులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఉగ్రవాదులు మన దేశం వైపు, కన్నెత్తి చూడకుండా చెయ్యాలనే, సంకల్పంతో త్రివిధ దళాలు వారిపై పోరాటం చేశాయన్నారు. ఈ పోరాటంలో మురళినాయక్ లాంటివారు వీర మరణం పొందారు. మురళినాయక్ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారు. అలాంటివారిని మనము గుర్తు పెట్టుకోవాలి. యువతకు మురళి నాయక్ లాంటి వారు స్ఫూర్తి కావాలి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలుతోపాటు మండల నాయకులు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, రమేష్ రెడ్డి,గౌస్ బాషా, ప్రవీణ్ రాయల్,శివ కోటిరెడ్డి, గిరిధర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, వెంకట ముని, తపసి మురళి రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోపీనాథ్ , శంకర్, తులసి రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ వాసు, సంగీత విశ్వనాథం, సునీల్, మన్సూర్, రాజారాయుల్, మునిరత్నం రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి సన్మానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని పలువురు అధికారులు కలిసినారు. అనంతరం ఏడవ వార్డు కౌన్సిలర్ బి ఆర్ సి కుమార్ పూల బొకే అందించి సెలవా కప్పి సన్మానించారు. అక్కడికి వచ్చిన బాధితుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కరపత్రాలను ఆవిష్కరించారు. 1996 నుండి ప్రతి గురువారం ఉచిత వైద్యం చేయడం జరిగింది. ఇకపై నందమూరి తారక రామారావు 102 జయంతి పురస్కరించుకొని మే 28 నుండి 79 రూపాయలకే ఈ కార్యక్రమంలో జగదీష్ నాయుడు, బిఆర్‌సి కుమార్, అప్పిరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.



# తేలికపాటి జాగ్రత్తలతో వేసవి వేడి నుండి ఉపశమనం

– నగర మేయర్ ఎస్ అముద

– నగరంలో "బీట్ ద హీట్" కార్యక్రమాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వేసవి వేడి నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ ఎస్ అముద పిలుపునిచ్చారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెసానిక్ మైదానం వద్ద రైల్వే గేట్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం ఆవరణంలో "బీట్ ది హిట్" కార్యక్రమాలను నిర్వహించారు. రైల్వే గేట్ పడినప్పుడు వాహనదారులు ఎండ వేడిమికి ఇబ్బంది పడకుండా గ్రీన్ మ్యాట్ తో పై కప్పు వేయించారు. వేచి ఉండే వాహనదారులకు మేయర్, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్ తాగునీరు, ఓఆర్ఎస్ నీరు అందించారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ భవనం ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. వేసవి నేపథ్యంలో పక్షులకు



నీరు అందించడం కోసం చెట్లలోని కొమ్మలకు మట్టి పాత్రలను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రజాప్రతినిధులు, అధికారులు నీరు పోశారు. అనంతరం భవన నిర్మాణ కూలీలకు వేసవి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నీరు పుష్కలంగా తాగాలని, నీడలో పనులు చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు, కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నగరంలో 15 ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచామన్నారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో బీట్ ద హీట్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. నగరంలో 500 మొక్కలు నాటామని, జనం ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో నీడ ఏర్పాట్లు చేశామన్నారు. గృహ నిర్మాణ కార్మికుల కోసం మొబైల్ చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే 11గం – 4 గంటల మధ్య ఎండలో తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ... నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఎంఎం వెంకటరమణ, కార్పొరేటర్ అశోక్, నాయకులు అట్లూరి శ్రీనివాసులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగరపాలక కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో భారత రక్షణ మంత్రి సలహాదారు జి సతీష్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు జి. సతీష్ రెడ్డి భారత రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు. మాజీ చైర్మన్, డీ.ఆర్.డీ.ఓ. కార్యదర్శి రక్షణ పరిశోధన,అభివృద్ధి విభాగం చైర్మన్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డికి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ గ్రూప్ అధినేత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి దివాకర్ రెడ్డిని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేతలు కన్నలి ప్రతాపరెడ్డి. కన్నలి ప్రవీణ్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు లు తిరుపతి తుడా చైర్మన్ పదవిని డాలర్స్ దివాకర్ రెడ్డి ఇవ్వడం చాలా ఉన్నత మైనదని తెలిపారు. ఈ సందర్భంగా కన్నాలి ప్రతాప్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. సందర్భంగా తిరుపతి ఆయన నివాసంలో డాక్టర్ సి దివాకర్ రెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకుని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## చిత్తూరు రూరల్ తెదేపా గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చిత్తూరు రూరల్ మండలంలో తెదేపా గ్రామ కమిటీల ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు రూరల్ పరిధిలో అనగల్లు, పాలూరు, పచ్చన పల్లి, బీఎన్‌ఆర్ పేట, గువ్వకల్లు, అనంతాపురం గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ కమిటీ ఎన్నికలు.. ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శశికర్ బాబు, కార్యదర్శి రఘు, జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరంగ ర్యాలీలో పాల్గొన్న మధుసూదన్ రాయల్




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శనివారం తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీ బాలాజీ సినిమా థియేటర్ తూర్పు ముఖసల్ ముడెప్ప సర్కిల్ మీదుగా గోకుల్ సర్కిల్ వరకు పార్టీలకతీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రాయల్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అవ్వడంతో పుంగనూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ వెంకటరమణ రాజుపెద్ద మోహన్ నాయుడు నూరుల్లా అనిల్ రాయల్ నూర్భా పర్వేజ్ ముబారక్ నూర్ ముజ్జు ఆఫ్రోజ్ ఆజం అప్సర్ జగదీష్ రాయల్ పెద్ద సంఖ్యలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగులో సాంకేతిక పద్ధతులపై అవగాహన



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రైతులు సాగు చేస్తున్న పంటల్లో సాంకేతిక పద్ధతుల అవలంబాలపై రైతుల ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం మండలంలోని కామ చిన్నయ్య పల్లి సచివాలయ కార్యాలయంలో నిర్వహించారు. మొబైల్ యాప్‌లు రైతుల పనిని సులభతరం చేస్తాయి, సౌకర్యవంతంగా ఉంటుందని జిల్లా వనరుల కేంద్రం ఇంచార్జ్ ప్రసన్న లక్ష్మి అన్నారు. అదేవిధంగా విత్తనాలు, వ్యవసాయ యంత్రాలు, పంట సంరక్షణ ఉత్పత్తులు వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లను కొనుగోలు చేయడం నుండి ఆన్‌లైన్‌లో ఉత్పత్తులను అమ్మడం ,ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను నేర్చుకోవడం వరకు, రైతులు ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడానికి, ఉత్పాదకతను పెంచడానికి మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ సంధ్య, రైతు భరోసా కేంద్రం ఇన్చార్జ్ సుప్రియ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విష్ణు నివాసంలో ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఏర్పాటు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో ఈస్ట్ డిఎస్పి భక్తవత్సలం, ఈస్ట్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విష్ణు నివాసంలో ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ కేంద్రాన్ని ప్రారంభించారు. టిటిడి సహకారంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. నేర చరిత్ర కలిగిన వారు ఎవరైనా, అనుమానితులను వెంటనే అదుపులోకి వారి ఫింగర్ ప్రింట్లను పరిశీలించేందుకు లైవ్ ఫింగర్ ప్రింట్ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని సీఐ తెలిపారు. లైవ్ ఫింగర్ ప్రింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల తిరుపతిలో నేర చరిత్ర కలిగిన వారు, అనుమానితుల ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 365 రోజులు 24 గంటల పాటు ఈ లైవ్ ఫింగర్ ప్రింట్ కేంద్రం పనిచేస్తుందని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

## ట్రాక్టర్ చోరీ - కేసు నమోదు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ దొంగతనం పై గుడిపాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ శనివారం మీడియాకు తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు శుక్రవారం రాత్రి మండలంలోని పానాటూరు గ్రామం వద్ద రాధాకృష్ణ గ్రానైట్ ఫ్యాక్టరీ ప్రక్కన తుమ్మలవారిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ నాయుడు ట్రాక్టర్ ను కాల్పు రాళ్ళు తీసుకెళ్లేందుకు ఉంచారు. రాత్రి వర్షం పడటంతో అక్కడే వదిలి వెళ్ళాడు. ఏపీ 39 యూటీ 1588 ట్రాక్టర్ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. దీని నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వెంటనే చోరీకి పాల్పడ్డ వ్యక్తులను గుర్తించి అరెస్టు చేస్తామనిఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## ఎస్వీ వైద్య కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో వైద్యులు, వైద్య విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు పిలుపునిచ్చారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ధ హీట్ నినాదంతో ఎస్వీ వైద్య కళాశాల ప్రాంగణంలో ఎండ తీవ్రతలను తగ్గించేలా మొక్కలు నాటడం, చలివేంద్రాలు ఏర్పాటు, పారిశుధ్య కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు అందరూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లో భాగంగా నాలుగు నెలల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ నెల బీట్ ధ



హీట్ నినాదంతో ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగేలా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వేడి పెరగకుండా మొక్కలు నాటడం, తదితర కార్యక్రమాలపై వైద్యులకు, వైద్య విద్యార్థులకు, వైద్య సిబ్బందికి, అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. ఎండ వేడిమి నుండి రక్షణ పొందేలా మరిన్ని కార్యక్రమాలు రూపకల్పన చేసుకొని మన చుట్టుపక్కల పరిసరాల ప్రజలకు, అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేత స్వచ్ఛ ఆంధ్ర పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగం అధిపతి డాక్టర సి. సునీత, డాక్టర్ సఖీర్ ఖాన్, డాక్టర్ హేమచంద్ర, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ శశికళ, వివిధ విభాగాల వైద్యులు, వైద్య అధ్యాపకులు, యూజీ,పిజి, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఎస్వి వైద్య కళాశాల స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్, వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో విశ్వ విజేతల తయారీ కేంద్రంగా విశ్వం టాలెంట్ స్కూల్



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో విద్యార్థులను విశ్వవిజయతులుగా తయారు చేసే కేంద్రంగా స్థానిక వరదరాజనగర్ లోని కుప్పం టాలెంట్ స్కూల్ విరాజల్లుతోంది. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల విజ్ఞానమే కాకుండా..భవిష్యత్తు పోటీ ప్రపంచానికి సరిపడే సమర్థతను అందిస్తోంది.ప్రాథమిక స్థాయి నుంచి పై తరగతుల వరకు విద్యా ప్రమాణాలు మెరుగు పరుస్తూ జిల్లాలోనే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్కూల్‌గా ఎదిగింది.

**సైనిక్ స్కూల్ విజయాలతో విశ్వం విద్యార్థుల ఆధిపత్యం:** 2024 సంవత్సరంలో నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో విశ్వం విద్యార్థులు అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. ఈ విజయం కేవలం వారి ప్రతిభను మాత్రమే కాదు,పాఠశాల నిర్వహణలో ఉన్న సిస్టమాటిక్ ట్రైనింగ్,తరచూ నిర్వహించే మాక్ టెస్టులు, నిపుణుల గైడెన్స్ ను ప్రతిబింబిస్తోంది. వెయ్యి మందికి పైగా విస్తం విద్యార్థులు సైనిక్ స్కూల్ నందు స్థానం పొంది రికార్డు సాధించడం, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక ఎంపికలు విశ్వం నుంచే కావడం విశేషం.

**"నవోదయ" విజేతల పుట్టినిల్లు:**"జవహర్ నవోదయ" విద్యాలయాల ప్రవేశ పరీక్షల్లోనూ విశ్వం టాలెంట్ స్కూల్ విద్యార్థులదే డామినేషన్. ప్రశ్నల శైలిని ముందే అంచనా వేసే విధంగా శిక్షణ ఇవ్వడం, కాంటెంపరరీ కంటెంట్ తో వారిని సిద్ధం చేయడం విజయానికి దారితీసింది.2025 నవోదయ ఫలితాలలో 37 మంది విద్యార్థుల ఎంపికతో విశ్వం టాలెంట్ స్కూల్ విజయ దుందుభి మోగించింది.

**ఐఐటి, నీట్, ఎన్టిఎస్ఈ, ఒలింపియాడ్లలో గర్వకారణమైన విజయాలు:** విశ్వం విద్యార్థులు జాతీయస్థాయి ఒలింపియాడ్ (గణితం, సైన్స్,ఇంగ్లీష్) స్పెల్ బి పోటీలు,ఎన్టిఎస్ఈ, ఎన్ఎంఎంఎస్ వంటి స్కాలర్షిప్ పరీక్షల్లో మెరిసిపోతున్నారు.ప్రతి విద్యార్థికి వ్యక్తిగత దృష్టి వారానికి కనీసం మూడు రివిజన్ టెస్టులు, ఫలితాలపై విశ్లేషణ ఇవన్నీ కలిసి విజయం సాధించేందుకు ఉపయోగపడుతున్నాయి.

**సదుపాయాలు, శిక్షణలో ప్రత్యేకత:** ప్రతి తరగతిలో ఐఐటి ఫౌండేషన్ ఇంటిగ్రేటెడ్ మోడల్,సైనిక్ అలాగే నవోదయ కోచింగ్ కోసం ప్రత్యేక టీచర్ల బృందం,తరచూ జరిగే మాక్ టెస్టులు, డౌట్ క్లియరింగ్ సెషన్లు, పిల్లల వ్యక్తిత్వ వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు వర్క్‌లు, కమ్యూనికేషన్ ట్రైనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్ అభివృద్ధి విజయాలకు కారణం. పాఠశాల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి విద్యార్థి భవిష్య త్తు పట్ల ఘాడమైన కట్టుబాటు కలిగి ఉండడం ఒక ప్రత్యేకత. 1 నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక కోర్సులు, సైనిక్, నవోదయ,ఆర్ఐ ఎంసి, మిలటరీ స్కూల్, ఐఐటి ఫౌండేషన్ వీరి ప్రత్యేకత.మరిన్ని వివ రాలకు 8688888802/93 99976999 నెంబర్లను సంప్రదించగలరు.



## రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ఆర్టీసీ డిపోగా కుప్పం

### – నూతన బస్సులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్ మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఆర్టీసీ డిపో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ కేటాయించిన 15 నూతన బస్సులను శనివారం కుప్పం డిపో ఆవరణలో ఏపీఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం డిపోను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన డిపోగా మల్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలు ఇచ్చారన్నారు. దాదాపు రూ.70 కోట్లతో కుప్పం బస్‌స్టేషన్ ఆధునికరించినట్లు తెలిపారు.మున్ముందు డీజిల్ బస్సుల స్థానంలో కుప్పం డిపో నందు అన్ని బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కుప్పం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యులు వైద్యం శాంతారామ్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజకుమార్, రాష్ట్ర నేత గోపీనాథ్, దళిత నాయకులు కన్నన్, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యంద్ర శేఖర్, ఆర్టీసీ డిఎం గోపినాథ్, జనసేన నేత నరేష్, బలరాం, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## కుంట్ర పాకంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం చేపట్టిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం కుంట్రపాక గ్రామపంచాయతీలో నిర్వహించారు. ముందుగా ఈ నెల థీమ్ "బీట్ ది హీట్ "–"వేడిని ఎదుర్కొందాం" లో భాగంగా తగిన జాగ్రత్తలు పైన అవగాహన, పంచాయతీ పరిధిలోని త్రాగునీటి సమస్యపై, చెత్త సేకరణ, తడి చెత్త పొడి చెత్త, పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలపై చర్చించి స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అవుతామని సిబ్బంది, గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ప్రజా పథకాల అమలుపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**దుర్గ సముద్రంలో:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపట్టుతున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర, కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బీట్ ది హిట్ అనగా, వేడి తీవ్రతను ఎలా తగ్గించుకోవాలి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ పరిధిలోని తడి చెత్త పొడి చెత్త, చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, ఇంకుడు గుంతలు, తదితర సమస్యలపై మాట్లాడి, ప్రభుత్వ పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ జివి నారాయణ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ,సంఘమిత్రాలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండ లంలోని కోగిలేరు సచివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్ర మాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల పరిశుభ్రత వంటి పనులు నిర్వహించాలని, సచివాలయ అధికారులు, జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు, కోగిలేరు గ్రామపం చాయతీలో గృహ నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాల న్నారు. కార్యక్రమంలో ఈపీఓపీఆర్డీ శారదాదేవి, పంచాయతీ కార్యదర్శి సుజాత, కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, వెల్ఫేర్ అధికారి నజీర్ బాషా, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి స్వరూప్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వనజ, ఏఎన్ఎం సుజాత, మహిళా పోలీస్ తేజస్వి వాణి, సచివాలయ సర్వేయర్ అజిత, అంగన్వాడీ కార్యకర్త సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజు పల్లి గ్రామపంచాయతీ కమ్మి నాయన పల్లి గ్రామం లో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయంపై మహిళా సంఘాల సభ్యు లకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏపీసీన్ఫ్ శిక్షణరాలు రాజమ్మ మహిళా రైతులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, మంజునాథ రెడ్డి, అది గౌడ్ పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, సంఘమిత్ర సుజాత, ఏపీసీన్ఫ్ ప్రతినిధులు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## తడలో స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**తడ, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఇంటి పరిసరాలలో చెత్త లేకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకొని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటు రోగాలు, డెంగ్యూ,మలేరియా, విష జ్వరాలు రాకుండా, ఉండేందుకు వీలుగా ఉంటుందని ఎంపీడీవో శేఖర్ నాయక్ అన్నారు. తడలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముందుగా తడ కూడలి వద్ద అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, ప్రజలు వివిధ పార్టీల నాయకులు మానవహారం గా ఏర్పడి ఎంపీడీవో ప్రజలకు ఆరోగ్యంపై పలుసూచనలను ఇస్తూ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తడ సర్పంచ్ ఆర్ముగం, తడకండ్రిగ సర్పంచ్ శశి కుమార్, కడెం మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, పంచాయతీ సెక్రటరీలు కళా గాబ్రియల్ మస్తాన్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కలిసిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శ్రీవారి ప్రసా దాలు అందజేస తనకు గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్గా ఆమెకి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పొంగురు నారాయణ కలిసి స్వామివారి ప్రసాదం అందచేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటిన సిబ్బంది



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏవో, తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ డి ఈ, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గ్రామీణ నీటి పారుదల శాఖ, పారిశుద్ధ్య, మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ ఈవో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఇటీవల తిరుపతి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ వెంకట రావు ని, ఆర్.టి.సి. బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలసి, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.టి.సి.లోని దళిత బహుజన ఉద్యోగులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించాలని స్టార్ కృష్ణ ఆర్.ఎం.ను కోరారు. చట్ట పరిధికి లోబడి తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని ఆర్. ఎం. వెంకట రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేష్, జయంత్ బాబు, రాజా, నల్లన్న సుబ్రమణ్యం, ప్రసాద్, గురుమూర్తి, ముని నాగరాజ, గంగరాజ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో నియోజకవర్గం పరుగులు : 32 వ డివిజన్ టిడిపి నాయకులు**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచి దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యంగా భావించి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నారని 32 వ డివిజన్ జనసేన పార్టీ కార్పోరేటర్ పూర్ణచంద్రరావు, తెలుగుదేశం చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి బెల్లం సతీష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతిలు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ప్రభుత్వ సిబ్బంది తోపాటు కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 32వ డివిజన్ పరిధిలోని స్థానిక నూతన వినాయక స్వామి దేవస్థానం ఎదుట నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకె ళ్లేందుకు కంకణ బద్ధులై ముందుకు సాగుతున్నారు ఆయన విజన్ ను అనుసరిస్తూ చిత్తూరు నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాలను చిత్తూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రధానంగా చిత్తూర్ నియోజకవర్గాన్ని స్వచ్ చిత్తూరు స్వర్ణ చిత్తూరు నియోజకవర్గంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిరంతర కృషి చేస్తున్నార న్నారు. శనివారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 50 డివిజన్ల తోపాటు గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లో సైతం ఆయన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగిం దన్నారు. గతంలో ఎంతోమంది జిల్లా కేంద్రమైన చిత్తూరు నియోజక వర్గాన్ని పాలించారని అయితే నియోజవర్గ అభివృద్ధిని లక్ష్యంగా చేసు కుని ప్రజల అండదండలతో అధికారుల సహకారంతో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. ప్రజలు హర్షిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర అభివృద్ధి మాత్రమే అని అన్నారు. దాచుకోవడం దోచుకోవడం గత ప్రభుత్వ పాలసీ అయితే రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చి ఆ ఆదాయంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన కర్తవ్యం అని అన్నారు. అలాగే చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని మొట్టమొదటిసారి చిత్తూరు నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నేటికీ ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారుల ద్వారా, ప్రజాప్రతినిధుల సహకారంతో ఆ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్నారు. రానున్న రోజుల్లో చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలే మారుతాయని రాష్ట్రంలోనే చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలోకి రావడం తథ్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ వార్డు అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, కార్యదర్శులు షాహినోర్, మోహన్ కుమార్, హారిక, రెడ్డి ప్రసాద్, వీఆర్వో కిషోర్,వార్డ్ మహిళా పిసి తేజ, 32 వ డివిజన్ శానిటేషన్ మేస్త్రి దేవేంద్ర,ఏ ఎన్ ఎం సుజాతతో పాటు తెలుగుదేశం పార్టీ 34 డివిజన్ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ వరద,నాయకులు మోహన్ నాయుడు, ఆనంద నాయుడు, జెసిబి బాలాజీ, 32 డివిజన్ తెలుగు దేశం పార్టీ మహిళలు రమా, గిరిజ, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్ధత్తుగా తిరంగ ర్యాలీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** భారత దేశ జాతి ప్రతిష్ఠను కాపాడుతూ ముష్కరులను అంతంచేసే క్రమంలో శక్తివం చన లేకుండా పాటుపడుతున్న భారత సైన్యానికి మద్ధత్తుగా నిలుస్తూ తెదేపా నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో సత్యవేడు లో గడియార స్థంభం కూడలి వద్ద నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో 'తిరంగా' ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పాకిస్థాన్ ముష్కరులు చేతిలో ప్రాణాలను కోల్పోయిన అమాయక భారత ఫౌరులకు నివాళులను అర్పిస్తూ, ప్రతికార చర్యగా ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని, ముష్కరులను హతం చేసిన భారత వీర జవాన్ల కృషిని భారత సత్తా చాటిన జవాన్ల వీరోచిత పోరాటం దేశం గర్వించదగినదని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశ భవిష్యత్ కు శ్రేయస్కరంగా చెప్పిన ఆయన దేశ రక్షణలో జవాన్ల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తేదెపా మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వి.కోట కోట గ్రేటర్ ఆధ్వర్యంలో ఆక్యూ ప్రెజర్ చికిత్స శిబిరం

**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో లయన్స్ క్లబ్ వెంకటగిరికోట గ్రేటర్ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఆక్యూ ప్రెజర్ చికిత్స శిబిరం ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ప్రముఖ రాజస్థాన్ ఫిజియోథెరపీ డాక్టర్లచే నిర్వహించబడును ఈ చికిత్స చాలా వ్యాధులకు ఆక్యు ప్రెజర్ ద్వారా చికిత్స చేయబడును కావున వి.కోట మండల ప్రజలందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్.ధీరజ్ ప్రజలందరినీ కోరినారు.

## కార్వేటి నగరంలో వర్షం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం పడింది. గత రెండు రోజులుగా ఎండ తీవ్రత కావడంతో వర్షం పడటంతో వాతావరణం చల్లబడింది.

## శ్రీకాళహస్తిలో తిరంగ యాత్ర



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విజయం సందర్భంగా ఎన్డీఏ పక్షాలు శనివారం సాయంత్రం తిరంగా యాత్ర నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించిన 'తిరంగ యాత్రలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, తిరుపతి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. బిజెపి నేత కోల ఆనంద్ లు శ్రీకాళహస్తి పట్టణం బేరి వారి మండపం నుండి నాలుగు మాడ వీధుల్లో ర్యాలీగా బయల్దేరి భారత్ మాతాకి జై అంటూ నినాదాలిస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారతదేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసేలా చేశాం. పాక్ లో ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్డీఏ పక్షాలు నాయకులు. కార్యకర్తలు, ప్రజలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవస్థానంలో విధులు సక్రమంగా నిర్వహించాలి

**- సెక్యూరిటీ సిబ్బందికి సలహాలు, సూచనలు**
**- శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహామూర్తి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మ గుడి వద్ద శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో సెక్యూరిటీ సిబ్బందితో మీటింగ్ శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థా నంలో యొక్క భద్రత, తనిఖీ, అనుమానిత వ్యక్తులు పట్ల తీసు కోవలసినటువంటి జాగ్రత్తలు, చర్యలు వారి యొక్క విధుల్లో పాటించవలసిన నియమాలు గురించి వారందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి డి.ఎస్.పి.కె నరసింహ మూర్తి. శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి పాల్గొన్నారు.



# వైభవంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి వసంతోత్సవాలు ప్రారంభం




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక వసంతోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారిని వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు.మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వసంతోత్సవాలు 19వ తేదీవరకుజరుగనున్నాయి.

**నేడు స్వర్ణరథోత్సవం...** మే 18వ తేదీ ఆదివారం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండుగగా జరుగనుంది. వసంతోత్సవాల కారణంగా ఆలయంలో నిత్యకల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ ముని రాజా, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని కుమార్, ఆలయ అర్చకులు , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాయుడుపేట పట్టణంలోని గోమతి సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని రూపొందించుటకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురుగునీరు పోవడానికి సైడ్ కాలువలు శుభ్ర పరుచుట, వీధులను శుభ్రపరుచుట, చెత్త కుప్పలు తొలగించుట, గ్రామాలలోని రోడ్డులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టుట, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, బ్లీచింగ్, సున్నం నిల్వ చేసుకొనుట, దోమల నివారణకు పాకింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రా కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఎంపీడీవో సురేష్ బాబు, ఎంఈఓ, అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరిమేనిపాడు క్వారీ అనుమతి రద్దు

(మొదటిపేజీ తరువాయి)

సంప్రదించింది. నేటి దినపత్రికి సూర్య వరుస కథనాలు ప్రచురించి.ఆరిమేనిపాడు గ్రామ ప్రజలకు అండగా నిలిచింది..ఆరిమేనిపాడు వారి అనుమతులను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) నిర్ణయం తీసుకుంది. తక్షణమే క్వారీని నిలుపుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామానికి చెందిన కొండగుట్ట సర్వేనెంబరు 65లో 10.926 హెక్టార్ల భూమిని గతంలో క్వారీ కోసం విశాంత్ ఇన్ ఫ్రా ఇంజనీరింగ్‌కు అధికారులు లీజు కింద మంజూరు చేశారు. లీజు అగ్రిమెంటు, పీసీబీ నిబంధనల షరతుల మేరకు గ్రావెల్ తరలించాలి. కానీ, నిర్వాహకులు షరతులు ఉల్లంఘించినట్లు పీసీబీ అధికారులు నిర్ధారించి మైనింగ్ అనుమతులను రద్దు చేశారు.

## ఆరిమేనుపాడు క్వారీ అనుమతులను రద్దు చేయిస్తా : ఎమ్మెల్యే




**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆరిమేనుపాడు గ్రామంలోని కొండ తవ్వకాలను నిలిపివేస్తానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ ఆరిమేను పాడు గ్రామస్తులకు బుధవారం హామీ ఇచ్చారు. ఆరిమేనుపాడు గ్రామ సభలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ్ శ్రీ దృష్టికి గ్రామస్తులు తీసుకొని పోవడంతో ఆమె స్పందించి వారికి కొండ త్రవ్వకాలను నిలిపి వేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడుతూ కోరి తవ్వకాలను నిలిపివేసి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె మాట్లాడుతూ ఆరిమేనుపాడు క్వారీ విషయమై ఇప్పటివరకు నా దృష్టికి రాలేదని మంగళవారం నా దృష్టికి రావడం జరిగిందని గ్రామస్తులు యువత తెలియజేయడంతో బుధవారం ఈ గ్రామానికి రావడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఆరిమేనుపాడు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని. తెలియజేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి అనుమతులను రద్దు చేయిస్తానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని మేము ప్రజలకు సేవ చేయడానికి ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ మీ ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ ప్రజల పక్షాన నిలుస్తుందని మీకు సేవ చేయడానికి ఉన్నానని మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల అధ్యక్షులు గుజ్జుల పూడి. విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఎంపీటీసీ గుంటమడుగు రఘురాం రాజు, ఉపసర్పంచ్ సుకుమార్ రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులకు బి.రవీంద్ర రెడ్డి, ఈశ్వర్ రాజు , మల్లికార్జున రాజు, కిషోర్ కుమార్ రాజు, కార్తీక్ రాజు, వినోద్ కుమార్ నాయుడు, పురుషోత్తం రాజు, షేక్ అల్లాభక్షం, మొద్దు చంద్ర, షేక్ రఫీ, సోమశేఖర్ రాజు, గుంటమడుగు సందీప్ రాజు, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, ఎ. ఫణీంద్ర, ఏ సుమన్ రాజు, గుంట మడుగు సాయి, ఏ వెంకటేష్, గుంటమడుగు. రవీంద్ర రాజు, పి. రవి, గ్రామస్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### క్వారీ నిలుపుదల కోసం గ్రామస్తులు అలుపులేని పోరాటం

ఆరిమేను పాడు గ్రామంలోని కొండగుట్టలో గ్రావెల్ క్వారీకి అధికారులు అనుమతి ఇవ్వడంతో ఆరిమేనిపాడు గ్రామస్తులు కొన్ని నెలల నుంచి అలుపు లేని పోరాటం చేపట్టారు. ఎన్నో కేసులకు ఎదుర్కొన్నారు. ఎన్నో అవమానాలు పద్దారు. గ్రామం బాగు కోసం క్వారీకి అనుమతిచ్చిన ప్రాంతం గ్రామంలోని పశువుల మేతకు, నీటి వనరులకు కేంద్రం గా ఉంది. దీంతో ఇక్కడనుంచి గ్రావెల్ తరలింపుతో తమకు సమస్య ఎదురవుతుందంటూ ఆందోళనకు దిగారు. ఎంతోమంది అధికారులను కలిశారు., ప్రజాప్రతి నిధులను కలిశారు. మైనింగ్ శాఖ అనుమతులు రద్దు అయితేనే సమస్యకు పరిష్కారం. అంతవరకు క్వారీ ప్రాంతంలో ఎలాంటి ఆందోళనలు చేపట్టినా చట్టం అతిక్రమించిన వారవుతారంటూ పోలీసులు, అధికారులు, గ్రామస్తులను హెచ్చరించారు. దీంతో గ్రామస్తులంతా కలిసి మైనింగ్, పీసీబీ అధికారులను ఆశ్రయించారు. ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఇక్కడి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ అధికారులు ఆరిమేనుపాడు క్వారీ ప్రాంతాన్ని సందర్శించారు. క్వారీ అనుమతులు పొందిన యాజమాన్యం మైనింగ్, పీసీబీ నిబంధ నలు, షరతులను అతిక్రమించినట్లు గుర్తించారు. ఈ మేరకు నివేదికలు ఇవ్వడంతో అనుమతులు రద్దు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

### ఆరిమేనుపాడు గ్రామానికి అండగా నేటి దినపత్రిక సూర్య

ఆరిమేను పాడు గ్రామానికి, గ్రామ ప్రజలకు, రైతులకు నేటి దినపత్రిక సూర్య అండగా నిలిచింది. వారు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామానికి జరగబోయే ప్రమాదాలను నేటిదినపత్రిక సూర్య తెలియజేసింది. ఆరిమేనిపాడు గ్రామస్తులు కొన్ని నెలల నుంచి అలుపు లేని పోరాటం చేస్తున్న గ్రామ ప్రజలకుగ్రామం బాగు కోసం క్వారీకి అనుమతిచ్చిన ప్రాంతం గ్రామంలోని పశువుల మేతకు, నీటి వనరులకు కేంద్రంగా ఉంది. దీంతో ఇక్కడనుంచి గ్రావెల్ తరలింపుతో తమకు సమస్య ఎదురవు తుందంటూ ఆందోళనకు దిగారు. ఎంతోమంది అధికారులను కలిశారు. వారికి" నేటి దినపత్రిక సూర్య" వారికి తోడుగా నిలబడి అండగా నిలిచి వారి అనుమతులను రద్దు చేయించే వరకు వారికి భరోసాగా నిలిచింది. ఆరిమేనిపాడులో క్వారీ అనుమ తులను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) నిర్ణయం తీసుకుంది. తక్షణమే క్వారీని నిలుపుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసి నిలుపుదల చేయడంతో మాకు అండగా నిలిచిన నేటి దినపత్రికి సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు ఆరిమేనిపాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాగే పేద ప్రజలకు అండగా ఉండాలని వారు కోరారు.

# వైద్య శాఖల మధ్య సమన్వయం లేదు

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షతన నిర్వహించగా మొదటి అదనపు జిల్లా జెడ్జ్ ఎస్.రమేష్, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడంతో పి సి పి ఎన్ డి టి యాక్ట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కేంద్రం లో చాలా కాలంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు తెలుసుకోలేక పోయారని, క్షేత్ర స్థాయిలో గల ఆశా, ఏఎన్ఎంలు స్థానికంగా ఉన్నప్పటికీ మొదటి, రెండు సంతానాలలో ఆడపిల్లలు ఉండి మూడవ సారి ఆ మహిళ గర్భం దాల్చిన విషయాన్ని ఎందుకు తెలుసు కోలేక పోతున్నారని, ఆ సమాచారం ఎందుకు రావడం లేదన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు కలిసి సిడిపిఒ లు, మెడికల్ ఆఫీసర్లతో కలిసి గత 10 సం. లలో ఎప్పుడైనా సమన్వయ సమావేశాలు నిర్వహించారా, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు అందించే పోషకాహారం వారు స్వయంగా వచ్చి తీసుకుని వెళ్లకపోవడం ద్వారా కూడా వారి ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని, ఈ విషయంలో రెండు శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు ఇద్దరు వ్యక్తిగతంగా ఆశా, ఏ ఎన్ ఎం, అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులు కొంత వరకు అర్థం అవుతాయని ఈ దిశగా పనిచేయాలన్నారు.

అక్రమ అబార్షన్ ల ద్వారా ఆడపిల్లలు చనిపోతే, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆడ పిల్లల నిష్పత్తి మరింత తగ్గుతుందన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి 2024 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 947 మంది స్త్రీలు ఉన్నారని, ఈ నిష్పత్తి ఇతర జిల్లాలతో పోలిస్తే చాలా తక్కువగా ఉందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేసే అధికారులు, సిబ్బంది భాధ్యతాయుతంగా పని చేయడం ద్వారా మాత్రమే లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ ను అరికట్టవచ్చునన్నారు.జిల్లాలో ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు సరిహద్దు గా ఉన్న నగరి, పలమనేరు, పుంగనూరు, వి.కోట మండలాలలో ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతి లేకుండా జరుగుతున్న అబార్షన్ ల శాతం మిగిలిన మండలాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నదన్నారు. డివిజన్ ల వారీగా ఆర్ ఎం పి డాక్టర్లతో సమావేశాలు నిర్వహించాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని ఆదేశించారు. మెడికల్ షాపులో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదనే విషయాన్ని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. స్కానింగ్ మెషిన్ లను అనధికారికంగా అమ్ముతున్న వారి పై నిఘా ఉంచాలని మహిళా పోలీస్ సిఐ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ అంశానికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధారాణి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, డిఐఓ హనుమంత రావు,జిల్లా ప్రధాన వైద్య శాఖ సూపరింటెండెంట్ డా. ఉషశ్రీ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కీర్తన,మహిళా పోలీస్ స్టేషన్ సిఐ మహేశ్వర్, ఎస్ఐ నాగసౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఐఫోన్ లోనూ ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్

**-ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు వెల్లడి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఐఫోన్ వినియోగదారుల కోసం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడీసీఎల్) మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఆండ్రాయిడ్ మొబైల్స్ లో మాత్రమే ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో వుండేదన్నారు. అయితే యాపిల్ ఐఫోన్ వినియోగదారులకు కూడా యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఇన్వెన్సిస్ సహకారంతో యాపిల్ ఐఓఎస్ మొబైల్ యాప్ ను రూపొందించామని వివరించారు.ఈ యప్ ద్వారా ఇకపై యాపిల్ వినియోగదారులు కూడా ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ సేవలను పొందవచ్చని తెలిపారు. వినియోగదారులు ఈ యాప్ ను యాపిల్ స్టోర్ నుంచిగానీ లేదా ఎపిఎస్పీడీసీఎల్ వెబ్సైట్ నుంచిగానీ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆండ్రాయిడ్ యాప్ తరహాలోనే ఐఓన్ మొబైల్ యాప్ లో కూడా సర్వీస్ సంబరు నమోదు/తొలగింపు,విద్యుత్ బిల్లు చెల్లింపు,మొబైల్ నంబరు అనుసంధానం,చెల్లింపుల వివరాలు, వినియోగదారుని వివరాలు,బిల్లు గణింపు, వినియోగ వివరాలు తదితర సేవలను వినియోగించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## తిక్కన జాతీయ అవార్డు అందుకున్న ముత్యాలసాయి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పూడేరు గ్రామానికి చెందిన యువకవి టి ముత్యాల సాయికి 17వ తేదీన న్యూఢిల్లీ కళామంచి ఆడిటోరియంలో నివేదికపై చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ వారు జాతీయ తిక్కన పురస్కారాన్ని ప్రధానం చేశారు చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్నారావు అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి ప్రత్యేక అతిథి ఎస్ కే రెహమాన్ కేరళ రాష్ట్ర జీఎస్టి కమిషనర్ సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ వి శ్రీనివాసరావు వంటి ప్రముఖుల చేతుల మీదుగా ముత్యాల సాయి తిక్కన జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల సాయి మాట్లాడుతూ కవిగా పలు రాష్ట్ర జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నానని మహాకవి తిక్కన పేరిట జాతీయ స్థాయి అవార్డు అందుకోవటం చాలా ఆనందంగా ఉందని తిక్కన కవి అవార్డు స్వీకరించిన నేను విలువైన కవిత్వాని రాసి సమాజ సంక్షేమం కోసం ప్రయత్నిస్తానని ముత్యాల సాయి అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ తిక్కన అవార్డు స్వీకరించిన సందర్భంగా పలువురు ముత్యాల సాయికి అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదు

**- శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి మాజీ చైర్మన్ కట్టా గోపి యాదవ్..**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరను సక్రమంగా నిర్వహించలేక ప్రజల చేత చిదరించుకున్న కూటమి నాయకులు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పై లేనిపోని నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి మాజీ చైర్మన్ కట్టా గోపి యాదవ్ తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగమ్మ జాతరను సక్రమంగా నిర్వహించకపోవడం, కూటమి నాయకుల్లో ఐక్యత లేకపోవడం వల్లే తిరుపతి ప్రజల్లో యాత్ర నిర్వాహకులపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి పై చేసిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు రాలేని కూటమి నేతలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ధన శేఖర్, శివా చారి, బచ్చు, ప్రకాష్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు సర్కిల్ ఆఫీస్ నందు నగిరి డిఎస్పి సైద్ అహ్మద్ అజీజ్ సిఐ హనుమంతప్ప ఎస్సై రాజ్ కుమార్ వారికి ప్రతిభా పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్స్ ఇచ్చి వారిని ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ రక్త పోటు దినోత్సవం

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భముగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ప్రసంగ ప్రసంగిస్తూ ప్రతి ఏటా సుమారు 10 లక్షల మరణాలకు అధిక రక్త పోటు కారణం అవుతుందన్నారు. దీనిపై అందరికి అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 17 వ తేదీన అధిక రక్తపోటు పై అవగాహనా దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. ప్రధానంగా జీవన శైలి గాడి తప్పడం, జీవ క్రియలు సరిగా లేక పోవడం, ప్రవర్తనా లోపాలు, పర్యావరణ సమస్యలు, మనుషుల్లో అధిక రక్తపోటు పెరుగడానికి కారణమని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు 3 నెలలకు సరిపడా ప్రోటోకాల్ నిర్ధారిత ఔషధాలు ఇవ్వడం తో బాటు వాటిని ప్రతి రోజు వాడాల్సిన ఆవశ్యకత ప్రవర్తనా నియమావళి గురించి కౌన్సలింగ్ ఇవ్వడం ఒక వేళ మందుల కొరకు ఎవరైనా రాకపోతే వారిని మిస్ లిస్ట్ లో ఉంచి ఫాలో అప్ ఇవ్వడం ద్వారా రాబోయే పది ఏళ్ళలో 5 లక్షల హృదయ సంబంధిత మరణాల ను నివారించడం



సాధ్య పడుతుందన్నారు. శారీరక వ్యాయామం, మంచి పోషకాహారం తీసుకోవడం, ఆహారంలో కారం ఉప్పు తగ్గించి తీసుకోవడం, అలాగే అధిక రక్తపోటు పై సాధారణ పౌరుల్లో అవగాహన పెంచేందుకు వైద్య నిపుణలతో సదస్సులు నిర్వహించడం ద్వారా అధిక రక్త పోటు ను నియంత్రించ వచ్చున్నారు. కార్యక్రమం లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మురళి కృష్ణ, డి ఐ ఓ ఇంచార్జ్ డాక్టర్ ఛత్ర ప్రకాష్ రెడ్డి, ఎన్ సి డి సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్, డాక్టర్ రూప్ కుమార్, కిరణ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు “అంతర్జాతీయ మ్యూజియం” దినోత్సవం..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు (ఆదివారం) అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం (సైన్స్ సెంటర్) నందు అన్ని రకాల సందర్శకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.శ్రీనివాస నెహ్రూ శనివారం ప్రకటన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియం (ఐసిఓఎం) నిర్వహించే ఈ ఉత్సవం మ్యూజియంలు మరియు విజ్ఞాన కేంద్రాలు,సంస్కృతి పరస్పర వినిమయం,జ్ఞానాన్ని భాగస్వామ్యం చేసుకోవడం అలాగే సమాజ అభివృద్ధిలో కీలకపాత్రను గుర్తించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.అన్ని వయసుల వారికి ఉచిత ప్రవేశం అందించడం ద్వారా వారు విజ్ఞాన కౌతకాలను,పరస్పర ప్రదర్శనలను, అదేవిధంగా విజ్ఞాన సాంకేతిక అద్భుతాలను అనుభవించడానికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అయితే త్రీడి షోస్,డిజిటల్ ప్లాంటోరియం షోస్,విజ్ఞాన డేమాన్స్, స్టేషన్ లెక్చర్ మరియు పార్కింగ్ ఫీజు అనేది యధావిధిగా వసూలు చేస్తామన్నారు.కావున పాఠశాలలు కుటుంబాలు మరియు విజ్ఞాన ప్రేమికులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యే ఉత్తమం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో స్థానిక హాకింగ్స్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారని పాఠశాల చైర్మెన్ హఫీజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ హఫీజ్ మాట్లాడుతూ సీబీఎస్ఈ అఫియేషన్ పొందిన తర్వాత మొదటిసారిగా విద్యార్థులు బోర్డు పరీక్షలు రాశారని మొదటి ప్రయత్నంలోనే విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ఒత్తిడి లేని అభ్యసనాన్ని అలవర్చుకోవాలని, మార్కులు, ర్యాంకులతో ముఖ్యం కావని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, ఒత్తిడి లేని జీవితాన్ని ఆస్వాదించాలని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఎన్నో సహపాఠ్య కార్యక్రమాలు పాఠశాల విద్యలో భాగం చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు సరైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని , సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలని విద్యార్థులకు హితవు పలికారు.మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ షబ్బీర్ అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలను అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగేలా సన్మాన సభ ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.






## ఎండ నుండి రక్షించుకోవడానికి స్వీయ జాగ్రత్తలు పాటించాలి

**-ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ కృష్ణవేణి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుత వేసవికాలంలో ఎండ నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి శ్రీయ జాగ్రత్తలు పాటించాలని స్థానిక శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 1 అధికారిణి డాక్టర్ కృష్ణవేణి అన్నారు.శనివారం కళాశాల ఆవరణలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సూర్యరశ్మిని తట్టుకోవడానికి ఎక్కువగా మంచినీళ్లు తాగటం,ఎండ సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం చేయాలన్నారు. తెల్లటి దుస్తులు ధరించడం వల్ల ఎండ తీవ్రత నుంచి కాపాడుకోవచ్చు అన్నారు.కళాశాల ఆఫీస్ సూపరింటెండెంట్ శాంతి మాట్లాడుతూ ద్రవపదార్థాలను ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతాన్ని పెంచుకోవచ్చు అన్నారు. ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ కె.పి పద్మజ మాట్లాడుతూ..కొబ్బరి నీళ్లు మజ్జిగ వంటి చలువ పదార్థాలను తాగాలన్నారు.కళాశాల ఆఫీస్ సిబ్బంది త్యాగరాజన్ మాట్లాడుతూ..స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా చెత్తను చెత్తబుట్టలో మాత్రమే వేయాలనే నైతికతను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. వడదెబ్బ వల్ల ఆరోగ్యం క్షమిస్తుందని అది తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎలక్ట్రీషియన్ సుమతి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత మన తక్షణ కర్తవ్యం అని డాక్టర్ పుష్పలత అన్నారు. వడదెబ్బ తగిలిన వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స అందించాలనే విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కలిగించాలని బయోటెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్ హేమలత కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు మొత్తం ముక్తకంఠంతో “బీట్ ద హీట్” అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుహాసిని, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ శ్రీలత,ఆఫీస్ సిబ్బంది సంధ్య,నీరజ,సుజాత, సువర్ణ, మురళి, పెద్ద ఎత్తున విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్ర ప్రారంభం




**నాయుడుపేట,మేజర్ న్యూస్:** స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాయుడుపేట విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. శ్రీనివాసులు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయుడుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి. వరప్రసాద్ రెడ్డి.నాయుడుపేట పట్టణ,రూరల్ ఏ ఇ ఇ లు శివ శంకర్.హరికృష్ణ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రామకృష్ణ మిషన్ సంస్కార శిబిరం 2025 ముగింపు సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్థానిక రామకృష్ణ మార్గ్, వినాయక నగర్ క్వార్టర్స్ వద్ద ఉన్న రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో గత నెల 28వ తేదీ నుంచి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సంస్కార శిబిరం-2025 కార్యక్రమం ఆదివారంతో(నేడు) ముగియనుంది. ముగింపు కార్యక్రమం ఉదయం 8.30 గంటల నుంచి ఆశ్రమంలోని వివేకానంద సభాంగనలో నిర్వహిస్తారు. శిక్షణ పొందిన విద్యార్థులు తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. తరువాత 10 గంటలకు జరిగే సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్. వి. కుమార్, గౌరవ అతిథిగా ఎస్వీ ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. మురళీకృష్ణ హాజరు కానున్నారు. రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి సుకృతానంద స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమయ్యి, సహాయ కార్యదర్శి స్వామి సత్త్వస్థానంద వందన సమర్పణతో ముగుస్తుంది.

## శ్రీకాళహస్తి మైనారిటీ నాయకుడు గయాజ్‌కు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 16 వవార్డు వైయస్సార్ పార్టీ మైనార్టీ నాయకుడు గయాజ్ ఆకస్మిక మృతి చెందారు. వారి పార్థివ దేహానికి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు. సిరాజ్, గోరా, పటాన్ ఫరీద్, ఫజల్, గఫూర్, జిలాని, షర్మిల ఠాగూర్, జంలేష, జబ్బర్, అస్లాం, రామచంద్రారెడ్డి, లీలా, ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, పెరుమాళ్, అట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతులకు సోమవారం నుంచి పచ్చారొట్ట పైర్లు అయిన ,జనుము విత్తనాలు రైతన్నలకు 50 శాతం సబ్సిడీలో ప్రతి ఆర్ ఎస్ కే లో సరఫరా చేయడం జరుగుతుంది. కావున కావలసిన రైతులు వారి ఆర్ఎస్కే నందు తమ పొలంబుక్, ఆధార్ కార్డ్, మొబైల్ తో సంప్రదించి జనుము విత్తనాలు తీసుకొనగలరు. 10 కేజీల బస్తా పూర్తి ధర-1090 రూపాయలు,సబ్సిడీ ధర- 545 రూ, లిరైతువాట చెల్లించాల్సిన ధర- 545 రూపాయలులి చెల్లించవలెను.మండల వ్యవసాయ అధికారిణి, హేమలత, తెలిపారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**పలమనేరు, మేజర్ న్యూస్:** సుప్రీం కోర్ట్, హైకోర్టు ఆదేశాల మేరకు పలమనేరు మండలంలోని సముద్రపల్లి గ్రామం లోని పరాగ్ డైరీ లో పలమనేరు జూనియర్ సివిల్ న్యాయ మూర్తి ఎం. లిఖిత ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు.అక్కడ పని చేయు వేళలను శుభ్రతను తెలుసుకున్నారు. వర్కర్స్ కి అందరికి ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. వారికీ న్యాయ పరమైన చట్టాలు గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాది అరిఫుల్ల ఖాన్, హెచ్.ఆర్ సుదర్శన్, డైరీ మేనేజర్స్, కోర్టు సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.




## ఎస్సీ, ఎస్టీ ఫోక్స్ షో కేసులో ముద్దాయికి రిమాండ్

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీ ఫోక్ షో కేసులో ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని ఆమెని గుంట పంచాయతీ నాగేంద్ర ఓ మైనర్ బాలికను మోసపూరిత మాటలు చెప్పి గర్భవతిని చేశాడని, బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ ఫోక్సో కేసు నమోదు చేసి ,ముద్దాయిని అరెస్టు చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి వివరించారు. ఈ కేసులో పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఎస్సై నాగేశ్వరరావు డిఎస్పి ప్రభాకర్ కు సహకరించారు.



## ఏపిఎస్పిడిసిఎల్ లో ఘనంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ సంస్థ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని,పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని అధికారులు,సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి,పి హెచ్



జానకిరామ్,ఎన్.శోభా వాలెంటీనా,కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ, జనరల్ మేనేజర్లు సి.ప్రసాద్,సురేంద్ర రావు,మురళి,రమేష్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పలమనేరులో స్వచ్ఛ -ఆంధ్ర స్వచ్ఛ -దివస్ కార్యక్రమం

**పలమనేరు, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ -ఆంధ్ర స్వచ్ఛ -దివస్ లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహించవలెనని ఆదేశించి ఉన్నారు. ఏప్రిల్ మాసమునకు సంబంధించి బీట్ ద హిట్, కార్యక్రమాన్ని పురస్కరించుకొని పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని దండ పల్లె రోడ్డు, శ్రీనాథ్ లేఅవుట్, నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో



నిర్వహించారు. అనంతరం బాపూజీ ఉద్యానవనంలో నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య, పి పి ఎస్, మొక్కలు నాటారు. ఇంకుడు గుంతలు పునరుద్ధరణ చేపట్టారు. వేసవి తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలు పై తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. చెట్ల పెంపకం ప్రోత్సహించాలన్నారు. తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ వాటి స్థానంలో బట్ట సంచులు కాగితపు గ్లాసులు వాటిపై అవగాహన కల్పించారు. నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య పారిశుద్ధ్య కార్మికులకు వాటర్ బాటిల్స్, గొడుగులు మొక్కలను పంపిణీ చేశారు. యు పి హెచ్ సి డాక్టర్ వారిచే హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం శ్రీపురం సీతారామయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్ భాస్కర్, మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టి పి ఎస్ ఇందిరా,యు పి హెచ్ సి డాక్టర్ కుమారి, చందన ప్రియా, శ్రీపురం సీతారామయ్య, పి పి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, వార్డ్ సచివాలయ సెకరెటరీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత ఉపాధ్యాయ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా మంజూరు చేయండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలో మినిమిన్ టైమ్ స్కేల్ పై పనిచేస్తూ పదిరోజులు క్రితం ఉపాధ్యాయులు పి.ఎఫ్.రోషన్ ఆలీఖాన్ మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుడి సతీమణి పి.మాలిన్, కుమారుడు సాదిక్ లు శనివారం ఎం.ఈ.ఓ బాలసుబ్రమణ్యంను కలసి ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ. ఎం.ఎస్. నంబర్.02 తేదీ 06.01.2025 ప్రకారం కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న(ఎం.టి. ఎస్ సహా) ప్రభుత్వ ఉద్యోగులు, విశ్వవిద్యాలయ సిబ్బంది,సొసైటీలో పనిచేస్తున్న వారు ప్రమాదంలో మరణిస్తే రూ.5లక్షలు,సాధారణంగా మృతి చెందితే రూ.రెండు లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించవచ్చునని ఉత్తర్వులు ఇచ్చివుండడంతో ఎం టి ఎస్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన పి.ఎఫ్.రోషన్ ఆలీఖాన్ కుటుంబానికి వర్తిస్తుందన్నారు. దీనికి సంబంధించిన అన్ని



ధృవీకరణ పత్రాలు ఎంఈఓ కు అందించామ న్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంషీర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగభూషణం, ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఏ.ఆర్.కుమార్,ప్రతాప్ లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పట్టిష్టంగా అమలు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా ప్రకటించిందని, అందులో భాగంగా మూడో శనివారం పారిశుద్ధ్యం, పరిశుభ్రతను దిశగా.. జిల్లాలో ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కోసం అందరి భాగస్వామ్యం కావాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు.

శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్. సమావేశ హాలు నందు కలెక్టరేట్ ఏర్పాటుచేసిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా సిబ్బంది, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్ లతో కలసి జిల్లా రెవెన్యూ అధికారి ప్రతిజ్ఞ చేసారు.

డి ఆర్ ఓ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా.. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, కార్యాలయాలలో ఉన్నటువంటి వారి సిటుకు సంబంధించిన రికార్డులను, ఫైల్లను భద్రపరచుకోవాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేటలో స్వచ్ఛంద్ర... స్వర్ణాంధ్ర..

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం కమీషనర్ చిన్నయ్య, ఆధ్వర్యంలో శనివారం స్వం చ్చాంద్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ' ప్రతిష్టాతకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీట్.దా. ఈట్ అనే కార్య గ్రామంలో అధికారులు, సిబ్బిందికి పలు సూచన లు జారీ చేశారు. ఇందులో భాగంగా వేసవి కాలం ఎండులు తీవ్రంగా ఉండంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహర్తిని తీర్చేం దుకు పట్టణ ప్రాంతంలో అనేక చోట్లు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండ ఆరోగ్య శాఖ నుండి ఏ.యన్. ఎమ్.ల ద్వార ఇంటింటి కి వెల్లి ఆరోగ్యం పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం చేపట్టా రు. అదే విధంగా టాపిక్ కూడళ్ళలో గ్రీన్ నెట్ లతో షడ్ నెట్‌లను ఏర్పాటు చేశారు. వేసవి తాపాన్ని తట్టుకనేలా ప్రజలలోఅవగాహన కల్పిస్తూ ప్లెక్సిలతో పురవీధులలో ర్యాలీచేపట్టారు.




## పర్యావరణ, పరిశుభ్రత పోలీస్‌ల లక్ష్యం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మా దేవాలయాన్ని శుభ్రం చేసుకొవాడానికి ప్రతి నెల మూడవ శనివారం రోజు పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవ డం చాలా సంతోషంగా ఉంటుం దని పోలీస్ స్టేషను శుభ్రం చేసు కోవడం వల్ల మాతోపాటు ఫిర్యాదు దారుడు ఆరోగ్యాని కూడా మేము కాపాడుకొగలుగుతామని ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాలతో ఏఆర్ డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆద్వర్యంలో పోలీసు గ్రౌండ్ లో ఏఆర్ సిబ్బందితో కలిసి పర్యావ రణ, పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ స్టేషన్ ల పరిసరాలను శుభ్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లోను, సర్కిల్ ఆఫీసుల్లోనూ, ఎస్డిపిఓ ఆఫీసుల్లోనూ పనికిరాని సామాన్లను తీసివేసి శనివారం ఉదయం శుభ్రపరిచినారు.పోలీసు స్టేషన్ పరిసార ప్రాంతాలు శుభ్ర పరచడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ముఖ్య ఉద్దేశంతో అధికారులు సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్లలో, కార్యాలయాలలో పరిశుభ్రతను పాటించి శుభ్రపరిచినారు పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క ఆరోగ్య పరిరక్షణ, వృత్తి పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బంది అధికారులు సంబంధిత సబ్ డివిజన్లలో శనివారం నాడు ఉదయం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అంతేకాకుండా వేసవికాలంలో పక్షులు మంచినీటి కోసం, ఆహారం కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు జిల్లా పోలీసు వారి గ్రౌండ్ లో ప్రత్యేకించి చిన్న మట్టిపాత్రలలో మంచినీటి తోపాటు వాటికి కావాల్సిన ఆహార పదార్థాలను కూడ ఎర్పాటు చేశామని ఏ ఆర్ డిఎస్పి రవీంద్ర రెడ్డి తెలిపారు. ఇదే విధంగా జిల్లా ఎస్పి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్ లో పక్షుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.





## ఒడిశాకు తిని వ్యక్తి మృతి

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని నలగం పల్లి పంచాయతీ కేసి ఖండిగకు చెందిన కే.నాగయ్య (51) (తండ్రి) కేశవయ్య గత రెండు సంవత్సరాల నుండి పెరాలసిస్ తో ఆరోగ్యం బాగోలేక జీవితంపై విరక్తి చెంది ఇతను 14వ తారీకు ఒడిస్సా కు తీసు కోవడం జరిగింది. వెంటనే ఇతని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమిం చడంతో అక్కడి వైద్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫర్ చేశారు. రెండు రోజులపాటు చికిత్స అనంతరం శుక్రవారం సాయంత్రం సుమారు 7:30 గంటలకు పైగా చనిపోయారు. ఇతని భార్య సుభాషిని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.



## ఉపనిషత్తులు, పురాణాలలోని సారాన్ని కవితా దృష్టితో అన్నమయ్య వర్ణన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తాళ్ళపాక అన్నమాచార్యులు కీర్తనలలో ఉపనిషత్తులు, పురాణాల సారాన్ని సహజ కవితా దృష్టి కనిపిస్తుందని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య అనుమాండ్ల భూమయ్య వెల్లడించారు. తాళ్లపాక అన్నమాచార్యులు వారి 617వ జయంతి సందర్భంగా అన్నమాచార్య కళా మందిరంలో శనివారం సాహితీ సదస్సు జరిగింది. అన్నమయ్య పదము – వెంగమాంబ పద్యము అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఉపనిషత్తులు, పురాణాల సారాన్ని శ్రీవేంకటేశ్వరుడుకి అన్వయించి స్వామి వారి మహిమలను భక్త లోకానికి కవితా రూపంలో అందించారన్నారు. వేంకటేశ్వరస్వామి మహత్యాన్ని కావ్యంగా వెంగమాంబ మలిచారన్నారు. వరాహ పురాణం, భవిష్యోత్తర, పద్మపురాణం, వేంకటేశ్వరస్వామి కథలను కావ్యంగా అభివర్ణించారన్నారు. ఇద్దరూ వేంకటేశ్వరస్వామి మహత్యాన్ని సరళంగా భక్తలోకానికి అందించారన్నారు.

# రేషన్ షాపు డీలర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో, మండలంలోని రేషన్ షాపు డీలర్లతో, ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమాదేశంలో ప్రతి రేషన్ డీలర్ ను పేరు పేరున పరిచయం చేసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను రేషన్ షాప్ డీలర్లు పునరావృతం చేయకండి. రేషన్ షాప్ డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి. మండలంలో రేషన్ డీలర్లు కొందరు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డీలర్ల తప్పుల కారణముగా ప్రజలు ప్రభుత్వాని నిందిస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వనికి చెడ్డపేరు వస్తుందన్నారు. రేషన్ షాపు డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి కార్డుదారునికి రేషన్ అందేలా చూడాలి. రేషన్ షాప్ ముందు ప్రజలు వేచి ఉండకుండా, రేషన్ ఇచ్చే సమ యాన్ని ప్రజలకు తెలియజేయాలి. రేషన్ షాపు డీలర్ల సమస్యలను తెలుసుకొని, సివిఎస్‌డిటి గంగయ్య ముందు వారి సమస్యను త్వరగా





పరిష్కరించాల్సిందిగాఆదేశించారు. బయట కార్డులు కారణముగా బియ్యం కొరత ఏర్పాడుతుందని డీలర్లు తెలిపారు. ఎమ్మార్వో, సివిఎస్ డి టిలతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. వచ్చే నెల నుండి స్టాక్ పెంచాలని, స్థానికులకు ప్రధాన్యాత ఇచ్చి ఆ తర్వాత బయట కార్డులకు బియ్యం పంపిణి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి మూడు లేదా 6 నెలలకు ఒకసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని, సమస్యలను తెలియజేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ సమావేశానికి హాజరు కాని వారు తగిన కారణాలు తెలపాలని లేకుంటే వారి స్థానంలో వేరే వారిని నియమిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, మండల రెవెన్యూ అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

పరిసరాల పరిశుభ్రతతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్‌లు తెలిపారు. శనివారం ఆరోగ్య సిబ్బందితో కలసి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేడిని ఓడించండి– పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోజుకు మంచి నీటిని 3 నుండి 4 లీటర్లు కన్నా ఎక్కువగా తీసుకోవాలన్నారు. నూనె పదార్థాలు, మసాలా దినుసులు, కారాలు, తక్కువగా తీసుకోవాలని అన్నారు. నూలు దుస్తులను ధరించాలని తెలిపారు. ఎండలో ఉదయం11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య తిరగరాదని అన్నారు. తలకు రక్షణగా తలపాగా కట్టుకోవటం , టోపీ, గొడుగు వాడటం మంచిదని అన్నారు. అంతే కాకుండా ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం ను నిర్వహించారు. అధిక రక్తపోటు వలన కలిగే అనర్థాలు, నివారణ చర్యలు తీసుకోవడం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీ హెచ్ ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ జాతరను జయప్రదం చేయండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మండల ప్రజలు అందరూ కలసి జయప్రదం చేయా లని ఆలయ అర్చ కులు గుణశేఖర్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ముత్యాలమ్మ వారి జాతర మహో త్సవమును అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు ఉదయం 7 గంటలకు అమ్మవారి కలశం ఊరేగింపు, సాయంత్రం 6గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అలాగే ఈ నెల 25 న ఉదయం 2 గంటలకు 101 బిందెల పసుపు నీళ్లు, సుగంధ ద్రవ్యాలతో మహాభిషేకం, అమ్మవారి ప్రత్యేక అలంకరణ, మహా మంగళ హారతి, తీర్థ, ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అలాగే సాయంత్రం 6 గంటలకు వివిధ రకాల మంగళ వాయిద్యాల, బాణాసంచా లతో అమ్మవారి పుష్ప పల్లకి సేవ జరుగుతుందని అన్నారు. కావున అమ్మవారి భక్తులు, మండల ప్రజలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేసి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు.



## భారత్ సైనికులారా సలాం: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతదేశం పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కీర్తిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తిరంగా యాత్ర నిర్వ హించారు. శ్రీకాళహస్తిలో త్రివర్ణ పతాకం రెపరెపలు ఆడింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ప్రజానికం కతం తొక్కింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ , తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జనసేన నాయకులు కొట్టె సాయి పాల్గొన్నారు. భారత్ సైనికులకు అమరవీరులకు ఘననివాళి అర్పించారు. శ్రీకాళహస్తి పట్టణం బేరివారి మండపం నుంచి నాలుగు మాడ వీధులు సాగిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం ర్యాలీ నిర్వహించారు.

